సూర్య దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 25 । మార్చి । 2025 । పేజీలు : 17



## కోటగుళ్ల ను సందర్శించిన ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం



3 లో

### ప్రజలకు సేవలు అందించేందుకు

# గ్రామ పరిపాలన ఆఫీసర్

- వీఆర్వోల స్థానంలో సర్కార్ నియామకం
- పూర్వ వీఆర్ఏ, వీఆర్ఓలకు అవకాశం
- మళ్లీ గ్రామాలకు రెవెన్యూ ఉద్యోగులు
- ఇప్పటికే వారి నుండి దరఖాస్తుల స్వీకరణ
- పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి మారుతున్న పేరు

సూర్య బ్యూరో ఉమ్మ డి వరంగల్, మార్చి 24, మేజర్ న్యూస్ సూర్య: గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునురుద్దరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రజలకు సేవలు అందించేందుకు గ్రామ పాలనాధికారి (జీపీవో) పేరుతో కొత్త అధికారులను అందుబాటులోకి తీసుకరానుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో , వీఆర్ఏల వ్యవస్థను రద్దు చేసి వారిని ఇతర శాఖల్లో కి పంపించింది. ఇప్పుడు ప్రతి ఊరిలో ఒక ఉద్యోగి రైతులకు అందుబాటులో ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం నియామకపు ప్రక్రియ ను మొదలు పెట్టింది. ఈ నెల 6 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్గం వీరి నియామకానికి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జీపిఓ పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక మిగతా 2లో..



### అర్ధరాత్రి అయితే చాలు...

# మొరం దందా స్టార్ట్



2 లో

- వంచనగిరిలో జోరుగా మట్టి, మొరం అక్రమ తవ్వకాలు
- టిప్పర్లు,ఇతర వాహనాల ద్వారా మొరం,మట్టి తరలింపు
- అందినకాడికి దండుకుంటున్న అక్రమార్కులు

# భక్తుల ఇంటికి భద్రాద్రి తలంబ్రాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



2 లో



### అర్థరాత్రి అయితే చాలు...

## మొరం దందా స్టార్ట్

గీసుగొండ మార్చి 23 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో మట్టి, మొరం తవ్వకాలకు అడ్డూ.. అదుపు లేదు.కొందరు అనుమతుల ముసుగులో ఎక్కువ మొత్తంలో తవ్వకాలు చేస్తున్నారు.మరి కొందరు యథేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ,అసైన్డ్,చెరువు శిఖాలలో తవ్వకాలు చేస్తున్నారు.అర్థరాత్రి లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. అవసరమున్న వారికి వేల రూపాయలు తీసుకుంటూ అమ్మకాలు చేస్తున్నారు.ప్రభుత్వానికి ఎలాంటి లీజు, పన్ను చెల్లించకుండానే రియల్ ఎస్టేట్ వెంచర్లకు,ప్లాట్లకు ఈ మట్టిని సరఫరా చేస్తున్నారు. కొన్నిచోట్ల అదికారులు వాహనాలను సీజ్ చేస్తున్నా.. మరికొన్నిచోట్ల ప్రజాప్రతినిధులు,ఇతరుల ఒత్తిడితో చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేయడం వల్ల పర్యావరణం దెబ్బతినడంతో పాటు విలువైన ప్రకృతి సంపద పక్కదారి పడుతోంది. ప్రభుత్వ అవసరాల కోసం కొంత అనుమతి ఇచ్చినా అదే సాకుతో దందా కొనసాగిస్తున్నారు.మరి కొంతమంది ఎలాంటి అనుమతులు లేకుండానే ఈ తవ్వకాలు చేస్తున్నారు. అధికార పార్టీ నేతలతో పాటు ఇతర నేతలు రింగ్గా ఏర్పడి ఈ మట్టి,మొరం తవ్వకాల చేపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.వీరి కనుసన్నల్లోనే తవ్వకాలు జరగడంతో పాటు మట్టి, మొరం తరలింపు కొనసాగుతోందని చర్చించుకుంటున్నారు.



### ప్రజలకు సేవలు అందించేందుకు...

# గ్రామ పరిపాలన ఆఫీసర్

మొదటి పేజీ తరువాయి..

శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. భూభారతి చట్టం అమల్లోకి రాక ముందే అధికారులను భర్తీ చేయడానికి కసరత్తు చేస్తున్న ట్లు తెలిసింది. భూమి హక్కులు, విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల జారీ , విచారణలు, పథకాలకు అర్హుల ఎంపిక , భూ సర్వేలో సహాయం, విపత్తుల సమచారం అందచేత, ప్రభుత్వ శాఖల మధ్య, సమన్వయం చేసే కీలక బాధ్యతలను ప్రభుత్వం జీపీవోలకు అప్పగించనుంది. భూభారతి చట్టం రూల్స్ ఫ్రేం చేసి అమలు చేయకముందే వీరందిరిని ఉద్యోగంలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. పట్వారీ వ్యవస్థ రద్దు త రువాత విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లను నియమించారు. అలాగే ఇప్పు డు గ్రామ పరిపాలన అధికారులుగా మారుతున్నారు. ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య వారధిగా పని చేసేలా ప్రభుత్వం నియామకం చేపట్టింది. ప్రతి ఊరికో గ్రామ పరిపాలన ఆఫీసర్ (జీపీవో) ఉండం ఖాయంగా కనిపిస్తుంది. పేరు ఏదైనా ఊరికొకరు బాధ్యతలు నిర్వర్తించే ఉద్యోగి నియామకం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

### గ్రామ పరిపాలన ఆఫీసర్ గా...

వీఆర్ఓ వ్యవస్థను తీసుకొస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలోనే ప్రకటించారు. వివిధ శాఖల్లోకి సర్దుబాటైన వీఆర్వోలు, వీఆర్ ఏల్లో ఎంపిక చేసి వారిని మళ్లీ రెవెన్యూ గ్రామాల్లలో నియమించనున్నారు. వారితో పాటు సర్వే సెటిల్మెంట్ విభాగంలో తీసుకోనున్నారు. గ్రామ పరి పాలన అ ధికారులుగా వచ్చే ఉద్యోగులకు అప్పటి వీఆర్ ఓలుగా విధులన్నీ యాధాతథంగా ఉండనున్నాయనే వ్యాఖ్యలు వారి నుండి వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా ప్రభుత్వ, భూముల రక్షణ, ఇసుక, మైనింగ్ , అక్రమ రవాణా నియంత్రణతో పాటు జనరల్ అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు ఉంటాయని సమాచారం. ఇక భూ సమస్యల పరిష్కారంలో దరఖాస్తు విధానమంతా ఆన్ లైన్ లో ఉంటుంది. ఈ క్రమంలో ఆ అప్లికేషన్ల పరిశీ లన , సమస్య వాస్తవ రూపానికి రిపోర్టు మాత్రమే గ్రామ పరిపాలన ఆఫీసర్లు ఇచ్చే వీలుంటుంది. ఆరోఓఆర్ యాక్ట్ 2024 ప్రకారం తాత్కాలిక భూదార్, శాశ్వత భూధార్, భూదార్ కార్డుల జారీ, సాదాబైనామాల క్రమబద్దీకరణ, దరఖాస్తుల పరిశీలన , వీలునామా, వారసత్వ విషయం లో మ్యుటేషన్ లో విచారణ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, నిర్ణయించిన రీతిలో హక్కుల రికార్డుల తుది ప్రచురణ తరువాత అమలు చేయాలి. ధరణి పోర్టల్ లో తప్పుఒప్పుల సవరణతో పాటు అసలే నమోదు కాకుండా పార్టు బి కింద పేర్కొన్న భూమి డేటాను పరిశీలించి రైతులకు న్యాయం చేయాల్సి ఉంది. భూ సమస్యల స్థితి , స్థాయిని బట్టి ఎవరు పరిష్కరించాలనే దానికి త్వరలో గైడ్ లైన్ ఇవ్వనున్నట్లు సమాచారం.

### గత ప్రభుత్వం రద్దు...

రెవెన్యూ శాఖలో వీఆర్ఓలకు అనుభవం ఉంది. ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా ఉన్న పూర్వ వీఆర్ఓలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా , నియంతృత్వంగా రద్దు చేసింది. 2020 ద్వారా రెవెన్యూ శాఖ నుంచి తప్పించింది. 2022 ఆగస్టు ఒకటో తేదిన లాటరీ విధానం ద్వారా వారిని ఇతర శాఖలు, కార్పొరేషన్లలో బలవంతంగా బదిలీ చేసినట్లు వారు ఆరోపించారు.

## భక్తుల ఇంటికి భద్రాద్రి తలంబ్రాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 24, మేజర్ న్యూస్ సూర్య: జనగామ ఆర్టీసీ డిపో లాజిస్టిక్ (కార్గో) ద్వారా భక్తుల ఇంటికే శ్రీ సీతారాముల కళ్యాణం తలంబ్రాలను రూ. 151 కే అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ పోస్టర్ ని ఆర్టీసీ అధికారుల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులు జనగామ బస్టాండ్ ఆవరణలో ఉన్న కార్గో లాజిస్టిక్ ద్వారా బుక్ చేసుకోవాలని కోరారు.అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతూ మరిన్ని వివరాలకు 9154298762 ను సంప్రదించాలన్నారు .కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 24, మేజర్ న్యూస్ సూర్య: వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను





పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 120 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులతో పాటు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగడి వేలం పాటలు

# రెండోసారి వాయిదా



నెక్కొండ మార్చ్ 24 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారాంతపు సంతలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో మేకలు గొర్రెల ఆ రహదారి కాంట్రాక్టు కొరకు నిర్వహించిన వేలం పాటలు సోమవారం మరోసారి వాయిదా పడ్డాయి. గ్రామపంచాయతీకి ప్రధాన ఆధారమనరుగా ఉన్న నెక్కొండ సంత నుంచి ఏటేటా ఆదాయం పెరుగుతు వచ్చినప్పటికీ ఇటీవల కాలంలో క్రమేపి ఆశించిన స్థాయిలో ఆదాయం సమకూరడం లేదు . ముఖ్యంగా మేకలు గొర్రెల కాంట్రాక్టు మొదటిసారి నిర్వహించగా నిర్దేశించబడిన ధర పలకలేదు. రెండోసారి సోమవారం కూడా ఇదే పరిస్థితి పునరావృతం అయింది. బహిరంగ వేలం పాటల్లో పాల్గొన్న కాంట్రాక్టర్లు మేకలు గొర్రెల రహదారి కాంట్రాక్టు కోసం 11.79 లక్షలకు పాట పాడగా నిర్ణయించిన ధర రాలేదని పంచాయతీ యంత్రాంగం వాయిదా వేశారు ఈనెల 26న మూడవసారి వేలంపాటలు నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందం తెలిపారు వేలం పాటల కార్యక్రమానికి మండల పంచాయతీ అధికారి దయాకర్ హాజరవగా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఆర్.సి వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా అభిషేక్



గీసుగొండ మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య)మానవ హక్కుల సంఘం సోషల్ మీడియా వరంగల్ జిల్లా కన్వీనర్ గా గీసుగొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన అయిలోని అభిషేక్ ను నియమిస్తూ స్టేట్ చైర్మన్ బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు నేషనల్ చెర్మెన్ డాక్టర్ మహమ్మద్ యాసీన్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంగుల అశోక్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ హెచ్ ఆర్ సి సంస్థలో తన కర్తవ్యాన్ని క్రమశిక్షణతో నెరవేరుస్తానని తెలిపారు.ఎల్లప్పుడూ రాష్ట్ర అధ్యక్షులు వారికి జిల్లా తోటి సభ్యులకు అన్ని విధాలుగా సహకారం అందజేస్తానని అన్నారు.పేద ప్రజల తరపున చట్టపరమైన దిశలో మానవ హక్కుల చర్యలో తోడ్పాటును నిర్వహించేందుకు కృషి చేస్తానని,ఆపదలో ఉండే ఏ వ్యక్తికైనా ఎన్.హెచ్. ఆర్.సి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## ఎఫ్.పి.ఓ మేళా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

గీసుగొండ మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారు సంఘాల ఎఫ్.పి.ఓ మేళా ఈ నెల 25,26,27 తేదీ లలో వరంగల్ జిల్లా జరుగుతుందని, దీన్ని వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని మండలంలోని రైతులు, రైతు సంఘాలు,ఎఫ్.పి.ఓ లు సద్వినియోగం చేసుకోవాలని మండల మండల వ్యవసాయ అధికారి పి.హరి ప్రసాద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా రిజిస్టర్ చేసుకున్న గుర్తింపు పొందిన 40 ఎఫ్.పి.ఓలు తాము స్వయంగా ఉత్పత్తి చేసిన వివిధ రకాల గృహ,వంటగది అవసరాలు, ఆరోగ్యాకరమైన అల్పాహారాలు,అందం, ఆరోగ్య వస్తువులు ఈ మేళాలో ప్రదర్శన అమ్మకాలు ఉంటాయని పేర్కొన్నారు.

## బయోమెట్రిక్ విధానాన్ని

# ఖచ్చితంగా అమలు చేయాలి

### హాజరు ప్రకారమే వేతనాలు చెల్లించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 24 మేజర్ న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా బయోమెట్రిక్ విధానాన్ని ఉపయోగించుకోవాలని బయోమెట్రిక్ హాజరు ప్రకారమే సిబ్బందికి వేతన చెల్లింపులు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం హాల్లో అన్ని శాఖల అధికారులతో బయోమెట్రిక్ హాజరు పరికరాలను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల సమయ పాలన మరింత క్రమబద్ధంగా ఉండేలా చేయడం కోసం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది తప్పనిసరిగా ఉదయం, సాయంత్రం నిర్దేశిత సమయం ప్రకారం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పర్యవేక్షించి, విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమయాన్ని కచ్చితంగా పాటిస్తూ పనితీరును మెరుగుపరిచే విధంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. సమయ పాలన పాటించడం వల్ల ప్రజలకు మరింత పారదర్శక సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక మంచి పరిణామం

### డీలిమిటేషన్ పై విపక్షాల దుష్ప్రచారం

### కొన్ని పార్టీలు ఢిల్లీలో దోస్తీ..గల్లీలో కుస్తీ !

### బీజేపీ 15వ డివిజన్ అధ్యక్షులు - ల్యాదల్ల ప్రభాకర్



గీసుగొండ మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య) ఒకే దేశం..ఒకే ఎన్నికల నినాదంలో భాగంగా బీజేపీ ప్రతిపాదించే జమిలి ఎన్నికల విధానంతో దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ 15వ డివిజన్ అధ్యక్షుడు ల్యాదల్ల ప్రభాకర్ అన్నారు.సోమవారం15వ డివిజన్ మొగిలిచర్లలో బీజేపి నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ15వ డివిజన్ అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ మాట్లాడుతూ భారత దేశంలో విపక్ష పార్టీలు అవకాశవాద రాజకీయాలు చేస్తూ,ఏ ఎండకు ఆ గొడుగు పట్టిన విధంగా ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీల అమలు చేతకాక తెలంగాణ రాష్ట్రంలో,కాంగ్రెస్,బీఆర్ఎస్,ఎంఐఎం పార్టీలు రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ పై దుష్ప్రచారం చేస్తూ,ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఢిల్లీలో దోస్తీ,గల్లీలో కుస్తీ అనే చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ రాదరపు శివకుమార్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్,జిల్లా కౌన్సిలర్ బిల్లా రమేష్,డివిజన్ నాయకులు లేంకలపెల్లి స్వామి,గుండె బోయిన రంజిత్, పిల్లల రవీందర్,రాదారపు మల్లికార్జున్, జెళ్ళ నాగరాజు,గబ్బేట శ్రీనివాస్,బందేల రేణుకా,కందుల రవివర్మ,ల్యాదళ్ళ శ్యామ్,మంద కోర్నెల్,కొట్టే భవాని,పంజా స్రవంతి,ల్యాదళ్ల సంధ్య,తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గోవిందరావుపేట మండలపరిషత్ అక్రమాలపై విచారణ జరుపాలని కలెక్టర్ కు వినతి

గోవిందరావుపేట, మార్చ్24 ( మేజర్ న్యూస్ సూర్య) : గోవిందరావుపేట మండల పరిధిలో సెలవులో ఉన్న పంచాయతీ కార్యదర్శికి వేతనం చెల్లిస్తూ నిధుల దుర్వినియోగం చేస్తున్న ఎంపీడీఓపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ పస్రాకు చెందిన బి. యాకయ్య సోమవారం గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గోవిందరావుపేట మండల పరిధిలో గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఆరెల్లి కుమారస్వామి గత ఏడు నెలలుగా విధులకు హాజరు కావడంలేదని, అయినా అతనికి పూర్తి వేతనం చెల్లిస్తున్నారని యాకయ్య తెలిపారు. అంతే కాకుండా కొన్ని గ్రామపంచాయతీల్లో పనులు చేయించకుండానే వీడీసి వ్రాయించి బిల్లులు చేయించుకుంటున్నారని, దీని వెనుక ఎంపీడీఓ హస్తం ఉందని, గోవిందరావుపేట మండల్ పరిషత్ లో నెలకొన్న అక్రమాలపై విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని యాకయ్య కలెక్టర్ ను వినతిపత్రం ద్వారా కోరారు. కాగా ఇదే విషయంపై ఎంపీడీవో గార్లపాటి జవహర్ రెడ్డి నీ సూర్యప్రతినిధి వివరణ కోరగా నిబంధనల ప్రకారమే నిధులు నిర్వహిస్తున్నామని అవకతవకలకు ఇలాంటి ఆస్కారం లేదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిబంధనల విధులు నిమర్తిస్తున్నామని తెలిపారు



## కోటగుళ్ల ను సందర్శించిన ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం

గణపురం రూరల్ మార్చి 24 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను ఇటలీకి చెందిన రాబర్టో ,మేఘా ఆధ్వర్యంలో ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం సోమవారం సందర్శించారు. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రభిషేకం అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇటలీ బృందం ఆలయ శిల్ప సంపదను తమ కెమెరాల్లో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. హైదరాబాదులో నూతనంగా నిర్మించనున్న ఒక మండపానికి నమూనా కోసం కోటగుళ్ళని సందర్శించినట్లు ఇటలీ బృందం తెలిపారు.

# భూగర్భ జలాలు పెంచడానికి కృషి చేయాలి

**బడి ఈడు పిల్లలను బడికి పంపి చదివించాలి**

**ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

స్టేషన్ ఘనపూర్, మార్చి 24,మేజర్ న్యూస్(సూర్య):వాన నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా కృషి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన 2.0 (డబ్ల్యుడిసిపిఎంకే ఎస్ వై 2.0) పథకం అమల్లో భాగంగా వాటర్ షెడ్ యాత్ర (నీటి పరీవాహక ప్రాంతం/యాత్ర) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా తాటికొండ గ్రామ పాత బస్టాండ్ నుంచి రైతు వేదిక వరకు వాటర్ షెడ్



ర్యాలీని పచ్చజెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు, విద్యార్థులతో కలిసి వాటర్ షెడ్ యాత్ర చేపట్టారు. అనంతరం రైతు వేదిక వద్ద శ్రమదానంలో భాగంగా మొక్కలను నాటి అందరితో వాటర్ షెడ్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణలోని (21) జిల్లాల వారీగా (35) ప్రాజెక్టుల ద్వారా మొత్తం (248) గ్రామాల్లో భాగంగా జనగామ జిల్లాలో మొదటిగా తాటికొండ గ్రామం తరువాత మీదికొండ



ఎంపికైందన్నారు. నీటిని వృథా కానివ్వకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భూమిలోకి ఇంకగా మిగిలిన వర్షపు నీటిని నిల్వ చేసేందుకు గాను చెక్ డ్యామ్స్, రాతి డ్యామ్స్, ఊట కుంటల ద్వారా భూగర్భ జల మట్టాన్ని పెంచడంతో సాగుకు నీరు అందుతుందని పేర్కొన్నారు. పచ్చదనాన్ని, నీటిని రక్షించే సామర్థ్యాన్ని పెంచటం కోసం భూసార, నీటి సంరక్షణ పనులకు ఈ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం, అడవి మొక్కల పెంపకం వంటి వాటిని ఉపాధి హామీ పథకం కింద పనులను అదనంగా ఈ గ్రామాలకు మంజూరు చేస్తామన్నారు. ఈ కరువు పనికి రోజుకు రూ. 300 ప్రభుత్వం చెల్లిస్తుందని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే వాటర్ షెడ్ పథకంలో భాగంగా రూ. 50 వేల రుణ సదుపాయాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందిస్తోందని, ఈ రుణ సౌకర్యాన్ని ఉపాధి కల్పన పనులకు



చేపట్టాలని సూచించారు.ముఖ్యంగాబడి ఈడు పిల్లలను బడికి పంపి చదివించాలనిఅన్నారు.వేసవి దృష్ట్యా ఈ మూడు నెలలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎండ దెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. తదనంతరం పలువురు వాటర్ షెడ్ మార్గదర్శకులను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాలతో పాటు మొమెంటోలను అందజేశారు. అదేవిధంగా మీదికొండ గ్రామంలో డీఆర్డీఏ వసంత జెండా ఊపి వాటర్ షెడ్ యాత్రను ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూవర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భజలాలను పెంచాలని,వేసవిలో ఎండ దెబ్బ తాకకుండా మూడు నెలలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.అనంతరం వాటర్ షెడ్ మార్గదర్శకులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, డీఏఓ రామారావు నాయక్, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు,డి ఎల్పీవో వెంకట్ రెడ్డి, మండల వ్యవసాయధికారి చంద్రన్ కుమార్,టీ ఏ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరబోయిన మణెమ్మ యాదగిరి,పీఆర్ ఏఈ రామకృష్ణారావు, ఏపీవో ప్రేమయ్య,పంచాయతి కార్యదర్శి ఎదునూరి సత్యనారాయణ,అశోక్,టీ ఏ జాంబ, వీరన్న,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల ఆహార పదార్థాలు అందుబాటులో ఉండేలా చూడాలి

**మిల్లెట్ పదార్థాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 24 మేజర్ న్యూస్: చిరుధాన్యాల ఆహార పదార్థాలు ప్రతి రోజు కలెక్టరేట్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డీఓకు సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ కౌంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ (సిరిధాన్యాలు) కౌంటర్ ను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించే దిశగా మిల్లెట్ ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. కలెక్టరేట్ కు అనునిత్యం ప్రజలు వస్తుంటారని, అలాగే ప్రభుత్వ సిబ్బంది, కుటుంబ సభ్యులు కూడా వినియోగించాలని మిల్లెట్స్ వినియోగం వల్ల ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వ సిబ్బందికి ఈ కౌంటర్ ఉపయోగపడుతుందని, ప్రజలు మిల్లెట్ ఉత్పత్తులను సులభంగా తీసుకోవడానికి కలెక్టరేట్ ప్రాంగణంలో నిరంతరంగా ఈ కౌంటర్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిల్లెట్స్ తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు పెరుగుతాయని, ఈ చర్య రైతులకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రత, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సూర్య):ఏకాగ్రత, పట్టుదలతో విద్యాను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్మండలంలోని ముత్యాలమ్మ గూడెం, ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహం, గూడూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ హై స్కూల్ (ఈఎంఆర్ఎస్) సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు.పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని సూచించారు.ప్రతీ సబ్జెట్ వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి ఎలాంటి సందేహాలు ఉన్నా తీర్చాలని,స్టడీ ఆవర్ లో ఉన్నా పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ ఏమైనా ఇబ్బంది ఉందా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిల్లలకు సూచించారు.అలాగే





ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అందరూ వసతి గృహాలను సందర్శించాలని సూచించారు.రాత్రి సమయాలలో నిరంతర విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి క్రిమి కీటకాలు, విషపురుగులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సంబంధిత వార్డెన్లు ఉపాధ్యాయులు ఉన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో , (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా డుతూ జిల్లావ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కా రం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. సిరోలు మండలం సీట్ల తండాకు చెందిన ఆంగోతు లచ్చు, వ్యవసాయ పెట్టుబడి సహాయం రైతు భరోసా డబ్బులు ఇప్పించగలరని దరఖాస్తు చేశారు. గార్ల మండలం పోచారం గ్రామానికి చెందిన మరికంటి రామయ్య, తాను ఆర్థికంగా చాలా నష్టపోయానని ప్రభుత్వపరంగా ఆదుకోవాల్సిందిగా దరఖాస్తు చేశారు. తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామానికి చెందిన బండారి వెంకట మల్లు, తన తండ్రి యొక్క ఆస్తినీ తన పేరు మీదికి మార్పిడి చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగూడ మండలం చింతగట్టు తండా, రైతు గూడెం గ్రామంకు చెందిన కుమార్ , నవీన్ తదితరులు కొత్తగూడ నుండి రైతుగూడెంకు రోడ్డు , చింతగట్టు తండా గ్రామాలకు వంతెన నిర్మాణము రోడ్డు సౌకర్యాలు కల్పించుటకు దరఖాస్తు చేసియున్నారు. నెల్లికుదురు మండలం, దుర్గ భవాని తండాకు చెందిన గుగులోతు నరేందర్, తన యొక్క వర్క్ బిల్లులను ఇప్పించుటకు దరఖాస్తు చేసుకున్నారు.జిల్లా కలెక్టరేట్ (10) ,రెవెన్యూ విభాగంకు చెందినవి (27) డిఆర్డిఓ (5), డిపిఓ (3), ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం (84) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు

**ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

తగు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి డైట్ మెనూ, సానిటేషన్, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల యొక్క స్థితిగతులు వారికి అందిస్తున్న సౌకర్యాలు ఉత్తమ ఫలితాలు సాధించుటకు తీసుకుం టున్న చర్యలను తనిఖీ చేయాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థి తుల దృశ్య తగిన ఏర్పాట్లను సమకూర్చాలని అన్నారు.ప్లాస్టిక్ రహిత కార్యా లయాలు, (సమాజం) కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలన్నారు. కలెక్టరేట్ లాబీలో డిఆర్డిఓ, మెప్మా మహిళా స్వయం సహాయక బృందాల చే ఏర్పాటుచేసిన స్టీల్ వాటర్ బాటిల్స్, జ్యూట్ బ్యాగులు , చేనేత వస్త్రాలు, జిల్లాలోని దుర్గాభవాని, మహిళ పొదుపు సంఘం, భవాని స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన వస్తువులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ఉద్యోగుల గృహాలలో సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ రహితంగా మార్చడం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా నాయక్, డి వి హెచ్ ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏ డి ఎస్ ఎల్ ఆర్ నరసింహమూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్ నాయక్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డి డబ్ల్యు ఓ ధనమ్మ, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఏపీడిఆర్డిఓ జయశ్రీ, మెప్మా పీడీ విజయ, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ,మార్చి 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి , ఉమరాణి లతో కలసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. పలు సమ స్యలపై మొత్తం85 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారు లకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్క రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీఎం ప్రజావాణిలో స్వీక రించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. మార్చి 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు నిర్వహించ నున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారుల సంఘం మేళలో సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు వివిధ శాఖల వారీగా 974 రాగా వాటిలో 65 మాత్రమే పరిష్కరించడం జరిగిందని మిగతా దరఖాస్తులను పరిష్కరించే విలున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పరిష్కరించుటకు వీలు లేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించ బడదో దరఖాస్తు దారుడికి వివరించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండాలి

**ఎస్ఐ బొల్లం వినయ్ కుమార్**

స్టేషన్ ఘనపూర్, మార్చి 24,మేజర్ న్యూస్(సూర్య):యువత అలాగే పెద్దవాళ్ళు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై బొల్లం వినయ్ కుమార్ అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో గంజాయి,మత్తు పదార్థాల వాడకంతో కలిగే నష్టాల గురించి గ్రామస్తులకుసోమవారం అవగహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యంగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఇటీవల గంజాయి సరఫరా చేస్తూ పట్టుబడగా వారిపై కేసు నమోదైన విషయంపై గ్రామస్తులకు వివరించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలన్నారు. ఎవరైనా గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వి. శంకర్,కానిస్టేబుల్ రఘు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# వాటర్ షెడ్ యాత్రను విజయవంతం చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 24 మేజర్ న్యూస్:ఈ నెల 29న జిల్లాలో నిర్వహించే వాటర్ షెడ్ యాత్ర ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో వాటర్ షెడ్ యాత్ర నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మా ట్లాడుతూ వేసవిలో నీటి వినియోగం, భూగర్భ జలాలు పెంపొందించేం దుకు ఈ నెల 22 న అదిలాబాద్ లో మొదలైన యాత్ర 29న జిల్లాలో కొన సాగుతుందని తెలిపారు. జిల్లాలోని రేగొండ, పలిమల, మల్హర్ మండలా ల్లోని మండలానికి రెండు గ్రామాల చొప్పున ఈ యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారునీటి పరిరక్షణ, సాగునీటి వనరుల పునరుద్ధరణ లక్ష్యంగా వాటర్ షెడ్ యాత్ర' చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.





నీటి నిల్వలను మెరుగుపరచడం, భూగర్భజలాలను రీఛార్జ్ చేయడం, రైతులకు నీటి సదుపాయం అందించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ వాటర్ షెడ్ యాత్రలో లైన్ డిపార్ట్ మెంటు అధికారులతో పాటు వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, పంచాయితి రాజ్, ఉద్యానవనశాఖ, భూగర్భ జల శాఖ, నీటి పారుదల శాఖ, ఆర్ డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. ప్రజలలో నీటి వినియోగం గురించి అవగాహన కల్పించడం కోసం ప్రచారరథం కేటాయించిన గ్రామాల్లో తిరగడం జరుగుతుందని తెలిపారు.వాటర్ షెడ్ యాత్ర నిర్వహించే గ్రామాల్లో నీటి వినియోగం పై ఫోటో ఎగ్జిబిషన్, మహిళ సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోటంచ జాతర హుండీల లెక్కింపు



రేగొండ,మార్చి 24,మేజర్ న్యూస్ (సూర్య) : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన కొడవ టంచ శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి జాతర హుండీల లెక్కింపు ప్రక్రియ నేడు (మంగళవారం) ఉదయం 10 గంటలకు ఆలయం ఆవరణలో జరగనుందని ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్, ఛైర్మన్ భిక్షపతి తెలిపారు. అంగరంగ వైభవంగా ఈ నెల 9 నుండి 16 వరకు నిర్వహించిన జాతర బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కోరిన మొక్కులు తీర్చే భక్తుల కొంగు బంగారంమైన స్వామి వారిని తలుచుకొని భక్తులు హుండీలలో కానుకలను సమర్పించుకున్నారు. కాగా బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించుకున్న కానుకల హుండీ ఆదాయ లెక్కింపు ప్రక్రియను అధికారులు, భక్తుల సమక్షంలో మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మహేష్,ఆలయ ఛైర్మన్ భిక్షపతి తెలిపారు.

## ఒకే దేశం...ఒకే ఎన్నికతో దేశాభివృద్ధి

### బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు



గీసుగొండ మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య): ఒకే దేశం..ఒకే ఎన్నికల నినాదంలో భాగంగా బీజేపీ ప్రతిపాదించే ఎన్నికల విధానంతో దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ గట్టికోప్పుల రాంబాబు అన్నారు. సోమవారం 16వ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జాలిగపు ప్రసన్న రాంప్రసాద్ ఆద్వర్యంలో పార్టీ ఆదేశాల మేరకు ఒకే దేశం -ఒకే ఎన్నిక ,భారతదేశం ఏకకాలిక ఎన్నికల సంస్కారణాల కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గట్టికొప్పుల రాంబాబు మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రభుత్వం పారదర్శక పాలన,ధనం,సమయం వృధాను అరికట్టేందుకు ఒకే దేశం ఒకే ఎన్నికలను ప్రతిపాదిస్తోందని, ఇందుకు ప్రజలందరూ మద్దతూ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గోదాసి అశ్విని కుమార్,జిల్లా సీనియర్ నాయకులు ఆరే కుమార్,మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు బండారి కళ్యాణి,మాజీ డివిజన్ అధ్యక్షులు సుంకరి రాజు,కన్వీనర్ సభవత్ గణేష్,కో కన్వీనర్ సంకటాల శ్రీనివాస్,శక్తి కేంద్ర ఇంచార్జి బైకని వెంకటేష్,బొమ్మగాని దిలీప్,డివిజన్ సీనియర్ నాయకులు సభవత్ నాగరాజు,భూట్ అధ్యక్షులు సరిత,అశోక్,బోసు రాజేష్,పాలాబోయిన నవీన్,తోగారు రాజ్ కుమార్,పర్శ నాగరాజు,జిల్లా డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్య ఖర్చులకై పెగళ్ళపాటి ఆర్థిక సాయం



గీసుగొండ మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రానికి చెందిన తాళ్లపెల్లి రమేష్ - నాగమణి ల కూతురు పుట్టిన కొన్ని రోజుల తర్వాత కడుపు సంబం ధించిన వ్యాధితో బాధ పడుతున్నది .నిరుపేద కుటుంబం కావడంతో, ఆ చిన్నారి పాపకు వైద్య చికిత్స చేయించడానికి ఇబ్బందులు పడుతూ,సాయం అందించాలని ప్రాధేయపడుతున్నారు. ఈవిషయాన్ని తెలుసుకున్న గీసుకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ - గీత దంపతులు మానవత్వంతో స్పందించి రూ.5వేలు పంపగా అట్టి నగదును కర్ణకంటి రజిత -రాంమూర్తి దంపతులు, ఆ చిన్నారి పాప తల్లికి అందజేశారు. సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ గీతమ్మ -లక్ష్మీనారాయణ సార్ పుణ్య దంపతులు అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నప్పటికీ,తమ పుట్టిన ఊరు గీసుకొండలో చిన్నారి అనారోగ్య పరిస్థితికి చలించి,ఆర్థిక సహాయం అందజేయడం వారి ఔన్నత్యాన్ని తెలుపుతుందని పేర్కొన్నారు.

# శ్రవణ్ శాస్త్రికి ఉగాది పురస్కారం

### జ్యోతిర్మిత్ర అవార్డు తో సత్కారం



నెక్కొండ, మార్చి 24: వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, జ్యోతిష వాస్తు పండితులు శ్రవణ్ శాస్త్రి బూరుగుపల్లికి ఉగాది పురస్కారం ప్రధానం చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వాస్తు,జ్యోతిష పండితులతో విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలో ఆదివారం జరిగిన జ్యోతిష సమ్మేళనంలో శ్రవన్ శాస్త్రిని సత్కరించారు. లబ్దప్రతిష్టులైన జ్యోతిష వాస్తు పండితులు, బహు జ్యోతిష గ్రంథ రచయితలు డాక్టర్ పుచ్చా శ్రీనివాసరావు , లక్కావజ్ఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి, ఆదిపూడి శివ సాయిరాం, విశ్వ జ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ చైర్మన్ డ్యాగం విశ్వనాథం ,ప్రముఖ న్యూమరాలజిస్ట్ శ్రీకాంత్ శర్మ ల సమక్షంలో జ్యోతిర్మిత్ర అవార్డును, ఉగాది పురస్కారం అందించి శాలువా కప్పి సన్మానించి అభినందించారు. నెక్కొండ ప్రాంతంలో జ్యోతిష వాస్తు





రంగాలలో సేవలు అందిస్తూ ఇప్పటికే ప్రఖ్యాత ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు, బెస్ట్ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్ అవార్డు, జ్యోతిష వాస్తు బ్రహ్మ,, జ్యోతిష పరిహార భాస్కర, బెస్ట్ వేదిక్ ఆస్ట్రాలజర్ అవార్డు లను అందుకున్న శ్రవన్ శాస్త్రి తాజాగా ఉగాది పురస్కారాల్లో సత్కారం పొందారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత శ్రవన్ శాస్త్రి మాట్లాడుతూ ఉగాది పురస్కారాల్లో ప్రముఖ పండితుల సరసన తన సేవలను గుర్తించి సత్కరించడం సంతోష మన్నారు. ఈ పురస్కారం వాస్తు జ్యోతిష రంగాల్లో తన బాధ్యతను మరింత సెంచుతున్నదన్నారు.

# సజావుగా పదో తరగతి ఆంగ్లం పరీక్ష

### రేగొండ,రంగయపల్లి కేంద్రాల డిఓలు : ఈశ్వరి,సతీష్

### మొత్తం 297 మంది విద్యార్థులు హాజరై వంద శాతం నమోదు

రేగొండ,మార్చి 24,మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలో సోమవారం జరిగిన పదో తరగతి ఆంగ్లం(ఇంగ్లీష్) పరీక్ష సజావుగా సాగినట్లు రెండు కేంద్రాల డిపార్టుమెంటు అధికారులు(డిఓ) ఈశ్వరి, సతీష్ లు అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. తెలుగు, హిందీ పరీక్షల మాదిరి గానే ఇంగ్లీష్ పరీక్ష నిర్వహణకు కూడా ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా





చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మండలంలోని రెండు కేంద్రాల వద్ద పరీక్ష మొదలైన దగ్గరి నుంచి ముగిసే వరకూ క్షేత్రస్థాయిలో ఉండి పరిశీలించినట్లు తెలిపారు. ఇరు కేంద్రాల్లో మొత్తం 297 మంది విద్యార్థులు ఉండగా, రేగొండ కేంద్రంలో 180 మందికి 180, రంగయపల్లి కేంద్రంలో 117 మందికి 117 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై వంద శాతం నమోదు అయినట్లు డిఓలు ఈశ్వరి, సతీష్ లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు.

## ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ నాగరాజు

కాటారం, మార్చి 24, మేజర్ సూర్య న్యూస్: ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని, ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ నాగ రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాల యంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వినతులను స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 8 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. భూ సంబంధిత దరఖాస్తుల 6, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ 01, వ్యవసాయ విభాగానికి సంబంధించిన దరఖాస్తు 01 చొప్పున వచ్చాయని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన ఆయన ఫిర్యాదులకు, అర్జీలకు సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీ ఓ వీరస్వామి, ఇరిగేషన్ ఏఈ రాజేష్, మండల పశువైద్యాధికారి డా .ధీరజ్, మండల వైద్య అధికారి డాక్టర్ మౌనిక, ఏపీవో లవ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### శనివారం నాటికి తప్పనిసరిగా పంటల వివరాలను వ్యవసాయ అధికారులు నమోదు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




హనుమకొండ సూర్య ప్రతినిధి , మార్చి 24 మేజర్ న్యూస్ సూర్య: రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని హను మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పౌరసరఫరాలు, మార్కెటింగ్, తూనికలు కొలతలు, తదితర శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో దొడ్డు రకం దాన్యం తో పాటు ప్రత్యేకంగా సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయ డం జరిగిందని, సన్న రకం ధాన్యానికి బోనస్ ను అందించినట్లు పేర్కొన్నారు. ఈ రబీ సీజన్లో కూడా అదేవిధంగా సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయను న్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నమోదు కాని పంటల వివరాలను శనివారం నాటికి అన్ని మండలాలలో తప్పనిసరిగా నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ మూడో వారంలో ధాన్యం వస్తుందనుకొని పంటల వివరాల నమోదును నిర్లక్ష్యం చేయవద్దన్నారు. హార్వెస్టర్ యజ మానులతో ఆర్డీవోలు, రవాణా శాఖ అధికారులు, తహసీల్దారులు, వ్యవసా య అధికారులు సమన్వయంతో మూడు రోజుల్లో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫిర్యాదులు వస్తున్నచోట్ల తూనికలు కొలతల శాఖ అధికారులు తూకాలను తనిఖీ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ముందస్తుగానే తూకాలను తనిఖీ చేయించుకోవాలని పేర్కొన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తూనికలు కొలతల శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను ముందుగానే పరిష్కరించుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ట్యాబ్, సాఫ్ట్వేర్ లను మూడు నాలుగు రోజుల్లో గా సిద్ధం చేసి పెట్టుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎప్పుడైనా రావచ్చు అని, అందుకు ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలన్నారు. గతంలో మాదిరిగా సన్న దొడ్డు రకం ధాన్యాల కొనుగోలుకు ఒకే ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ కోసం షెడ్ నెట్టును ఏర్పాటు చేయాలని తెలిపారు. ధాన్యం క్లీనింగ్ కోసం విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. సాయంత్రం ధాన్యం కొనుగోలు సమయంలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. సన్నరకం దాన్యం బస్తాలపై



తప్పనిసరిగా స్టెన్సిల్స్ వేయాలని, స్టెన్సిల్స్ వేయకుంటే సెంటర్ ఇన్చార్జిలపై చర్యలు ఉంటాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి ఫిర్యాదుల కోసం హెల్ప్ డెస్క్, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లతో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, ఎల్ డి ఎం శ్రీనివాస్, మార్కెటింగ్, తూనికలు కొలతలు, రవాణా శాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణ అనుమతులను వెంటనే రద్దు చేయాలి



సంగెం, మార్చి 24 (మేజర్ న్యూస్ సూర్య ): సంగెం మండలంలోని మొండ్రాయి గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణం కోసం ఇచ్చిన అనుమతులను. వెంటనే వెనక్కి తీసుకోవాలని గ్రామస్తులు ఎమ్మార్వో రాజు కుమార్ ని కలిసి మెమొరాండం ఇవ్వటం జరిగింది. ఈ సంధర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచన మేరకు సంగెం మండలంలోని బంజారా బిడ్డల ఆరాధ్య దైవమైన శ్రీ సంతులాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం ఇటీవల సంగెం ఎమ్మార్వోను కోరగా వారు మొండ్రాయి గ్రామంలో 20 గుంటల భూమిని కేటాయిస్తున్నట్లు ప్రతిపాదనల వినికిడి. దీనిని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పంపినట్లు కొన్ని వార్త పత్రికల్లో, వాట్సప్ గ్రూపుల్లో చూడడం జరిగింది.సంగెం మండలంలో బంజారా జనాభా అధికంగా ఉన్నందున వారి ఆరాధ్య దైవమైన శ్రీ సంత్

**మొండ్రాయి గ్రామంలో 20 గుంటల భూమిని ఎమ్మెల్యే కేటాయిస్తున్నట్లు వినికిడి**

**ప్రభుత్వ భూమి లేక ఇబ్బందులు పడుతున్నామంటున్న గ్రామ ప్రజలు**

**గ్రామంలో బంజారా బిడ్డలు లేరు... హామీ ఎందుకు ఇచ్చినట్లు...?**

**ఇచ్చిన మాట వెనక్కి తీసుకోవాలని అంటున్న గ్రామ ప్రజలు**

**ఎమ్మార్వో కు మెమొరాండం అందించిన గ్రామస్తులు**

సేవాలాల్ మందిరం నిర్మాణాన్ని మొండ్రాయి గ్రామ ప్రజలు స్వాగతిస్తున్నాం. కానీ గ్రామంలో ప్రభుత్వ భూమి లేనందున బంజార బిడ్డలు ఉన్న గ్రామాల్లో ఎక్కడైనా కట్టుకోగలరని కోరుకుంటున్నాం. మొండ్రాయి గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నది కొద్ది మాత్రమే..గ్రామంలో ఒక్కరు కూడా బంజార వారు లేరు..ప్రభుత్వ భూమి ఎక్కువగా లేక పోవడం వలన గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,వేరే గ్రామానికి వెళ్ళాయి.. మహిళా సంఘాలకు, కుల సంఘాలకు,యువతకు లైబ్రరీ, ఆటలడుకోవడానికి ప్రభుత్వ స్థలం లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వేరే గ్రామాల వారికి 20 గుంటల భూమి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మొండ్రాయి రెవిన్యూ పరిధిలో ఒక్క గుంట భూమిని కూడా వేరే గ్రామానికి కేటాయించినా గ్రామస్తులు అందరం ఒక్కటిగా ఉద్యమాలు చేయటానికైన వెనుకాడమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని మొండ్రాయిలో ఉన్న ప్రభుత్వ భూమిని గ్రామ అభివృద్ధి కోసమే ఉపయోగించి,గ్రామ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొండ్రాయి గ్రామస్థులు పెండ్లి పురుషోత్తం రెడ్డి, పోషాల ప్రవీణ్ గౌడ్, కుమార్,వేల్పుల భద్రయ్య,కడుదురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

తొర్రూర్ మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య): సూర్యాపేట జిల్లాలోని బీబీగూడెం శివారులో ఆదివారం సాయంత్ర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తొర్రూరు మండలం కాంటెయ్యాపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ (34), ఆయన భార్య రేణుక (28), కుమార్తె రిషిత (8) ల మరణం గ్రామాన్ని విషాదంలో ముంచింది. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అసెంబ్లీ సమావేశాల ను వదిలి మధ్యలోనే నేరుగా కాంటెయ్యాపాలెం గ్రామానికి చేరుకున్నారు. మృతుల పార్థివ దేహాలను సందర్శించి, వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ ఒకే కుటుంబం రోడ్డుప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో హృదయవిదారకమైన విషయం అన్నారు. వారి మరణం పట్ల నాకు ఎంతో బాధ కలిగిందన్నారు. ఈ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ హనుమండ్ల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సీహెచ్.మహేందర్ జీ



ములుగు ప్రతినిధి, మార్చ్ 24 (మేజర్ న్యూస్ సూర్య ) : ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సిహెచ్.మహేందర్ జీ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. గ్రీవెన్స్ లో మొత్తం 27దరఖాస్తులు రాగా అందులో 8 రెవెన్యూ భూ సమస్యలు, 19ఇతర శాఖలకు సంబంధించి వచ్చాయి. ఈ సందర్భంగా మహేందర్ జీ మాట్లాడుతూ.. ప్రజల దరఖాస్తులు సత్వరమే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుకు సంబంధించిన పురోగతిని దరఖాస్తు దారునికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. గ్రీవెన్స్ లో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనెం రాంచందర్ రావు భూసమస్యలపై వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో సర్వేనెం.69,4/1 గల ప్రభుత్వ భూమిని రెవెన్యూ ఉద్యోగి కబ్జా చేశాడని ఆరోపించారు. గతంలో పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు సమ గ్రమైన విచారణ జరిపి అక్రమ పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం వెంకటాపురం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు, పూనెం పవన్ కుమార్, పోడెం రాజేష్, కోరం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా లక్నవరం ముంపు గ్రామాలకు ఎస్సారెస్పీ సాగునీరు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ములుగు మండలంలోని లక్నవరం ముంపు గ్రామాలైన రాయినిగూడెం, పంచాయత్కలపల్లి, కొత్తూరు, దుబ్బగూడం, పెగడపల్లి, లాలయగూడెం, జగ్గన్నగూడెం, అంకన్న గూడెం, సర్వాపూర్, ఖన్నాయిగూడెం గ్రామాలకు ఎస్సారెస్పీ సాగునీరు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజాద్ పాషా కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు తవిటి నారాయణ, మంకిడి కృష్ణ, ఆగబోయిన సాంబయ్య, గొంది సాంబయ్య, పోతయ్య, పాపయ్య, నాగయ్య పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 24 మేజర్ న్యూస్:క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించ గలమని తెలిపారు. సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్లట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారన్నారువ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నారని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందని అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. బాధితులకు మందులు అందజేస్తూ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం నిర్వహిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గితే వారి నుంచి బ్యాక్టీరియా మరొకరికి సోకుతుందని, తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిన సమయంలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అంటువ్యాధి



కావడంతో ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ క్షయ బారిన పడే ప్రమాదం ఉందని, పూర్వీకుల నుంచి సోకే వ్యాధి కాదని, కేవలం దగ్గు ద్వారా వ్యాపించే ప్రాణాంతకరమైన వ్యాధి క్షయ అని, ఇది గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోకుతుందని, అక్కడి నుంచి మెదడు, కిడ్నీ ఇతర భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు దానికి సంబంధించిన లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. క్షయకు గురిచేసే వైరస్ ఊపిరితిత్తుల్లో నివసిస్తుంది కాబట్టి పోషకాహార లోపంతో బాధపడే వారికి, వెంటిలేషన్ సరిగా లేని ఇళ్లలో ఉండే వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి, మధుమేహం హెచ్ఐవి బాధితులకు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. వ్యాధి బారిన పడిన వారిలో ఎడతెరిపిలేని దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడటం, సాయంత్రం వేళ జ్వరం రావడం, నీరసంగా ఉండటం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, ఆయాసం అధికంగా ఉండడం, ఆకలి మందగించడం, వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. మైక్రోస్కోపీ ఆర్ పిసిఆర్, సి బి నాట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. క్షయ పై అందరికీ అవగాహన ఉండాలని, అప్పుడే నియంత్రణ సాధ్యమవుతుందని మధుమేహ బాధితులు వృద్ధులు, పొగ తాగే అలవాటు ఉన్నవాళ్లు, గుట్కా, పాన్ తినేవారు, ఈ వ్యాధి లక్షణాలు కలిగి ఉన్నప్పుడు వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి పిహెచ్ సి లో ఈ పరీక్షలు చేసి అన్ని రకాల మందులు ఇస్తారని, క్షయ వ్యాధి బారిన పడినవారు ఆరు నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందించారు.అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి అవగాహన స్టాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మార్చి 24, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం మాదకద్రవ్యాల జిల్లా నిరోధక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలనీ, గంజాయి, డ్రగ్స్ రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, హై వే ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ పంపిణీ చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేయాలని తెలిపారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనని, గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 350






ప్రహరీ క్లబ్ ల ద్వారా విద్యార్థులలో గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై చైతన్యం కల్పించాలని సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లోని, ప్రముఖ రోడ్ల కూడళ్ల లో టోల్ ఫ్రీ నంబర్ 1908 ప్రదర్శించాలన్నారు. పోలీస్,విద్య, మెడికల్, అధికారులతో ప్రత్యేక బృందంగా ఏర్పాటుచేసి పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు పై విస్తృత అవగాహనకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.డిసిపి ఈస్ట్ జోన్ అంకిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు, రవాణాపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు జరగకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, డి ఎం హెచ్ ఓ. సాంబశివ రావు, జిల్లా సంక్షేమ అధికారి రాజామణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఎస్ పి సైదులు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఏసీపీలు కిరణ్ కుమార్, రవీందర్, రవాణా, పోలీస్, డ్రగ్స్, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మార్చి 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (66) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సరైన విధంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. అలాగే తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికాబద్ధంగా వేసవి కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఎంపిక చేసిన 12 గ్రామాల్లో మార్కింగ్ ను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి ప్రియకు పదివేల ఆర్థిక సాయం అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి ,మార్చి 24(మేజర్ న్యూస్ సూర్య): అమ్మానాన్నలు మృతి చెంది అనాథగా మారిన సాయి ప్రియ కుటుంబానికి సోమవారం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి నిరుపేదలకు అండగా నిలిచి మానవత్వం చాటుకున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనికి చెందిన బొమ్మెర సతీష్ కు రక్షితతో 10 సంవత్సరాల కిందట వివాహమైంది. వారికి తొమ్మిదేళ్ల కుమార్తె సాయిప్రియ జన్మించగా విధి వారి జీవితాలను వెక్కిరించింది పాప జన్మించిన 9 రోజులకే అనారోగ్యంతో తల్లి రక్షిత మృతి చెందింది. గౌడ కులానికి చెందిన సతీష్ కులవృత్తి అయిన తాటిచెట్లు ఎక్కుతూ కల్లు గీసి అమ్ముకుంటూ సాయి ప్రియకు తల్లి తండ్రి అన్ని తానే అయి కుటుంబాన్ని పోషిస్తున్నారు. రోజువారి వృత్తిలో భాగంగా తాటి చెట్లు ఎక్కి తిరిగి ఇంటికి వెళ్తుండగా మండల కేంద్రం శివారులోని హెచ్.పీ గ్యాస్ గోడౌన్ వద్ద వరంగల్- ఖమ్మం జాతీయ రహదా రిపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సతీష్ అక్కడికక్కడే మృతిచెందారు .దాంతో సాయి ప్రియ తల్లి తండ్రులు లేక అనాథ మిగిలింది. విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి సోమవారం సతీష్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని సాయి ప్రియ కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.బాలిక ఉన్నత చదువులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగు కుమారుడు,మాజీ సర్పంచ్లు గాదె రవీందర్ రెడ్డి, గారె నర్సయ్య,గజవెల్లి ప్రసాద్,ఎంపిటిసి రాంచందర్, ఫౌండేషన్ ప్రతినిధులు రంగారెడ్డి , సంతోష్ గౌడ్ ,మధుకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి,ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు సురేందర్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్లకు బోనస్ వెంటనే ఇవ్వాలి

### బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్

కాటారం, మార్చి 24, మేజర్ సూర్య న్యూస్: ఎన్నికల హామీలో భాగంగా సన్న వడ్లు పండించిన రైతులకు కింటాకు రు. 500 రూపాయల బోనస్ ఇస్తా అన్న కాంగ్రెస్ సర్కార్, వెంటనే రైతులకు బోనస్ రైతుల అకౌంట్లో వేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో బిజెపి పార్టీ తరపున రైతులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు బోనస్ పైసలు అందించాలని ఈ సందర్భంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పిందని మండిపడ్డారు. మండలంలో ఎక్కడనో ఒక కాడ మొదలు పంపిన కొద్ది మంది రైతులకే పడ్డాయని, ఇప్పటివరకు మండలంలోని ఎక్కువమంది రైతులకు సన్న వడ్ల బోనస్ పడలేదని ఆయన ఆవేదన చెందారు. ధాన్యం అమ్మిన వెంటనే బ్యాంక్ ఖాతాలో బోనస్ వేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, సుమారు రెండు నెలలు కావస్తున్న ఇప్పటికీ రైతులకు బోనస్ డబ్బులు పడలేదని మండిపడ్డారు. రైతు రెక్కలు ముక్కలు చేసుకుంటూ సన్న వడ్లు పండించారని, కింటాకు రూ. 500 బోనస్ అంటే కష్టం మిగులుతుందని ఆశపడ్డామని అన్నారు. బోనసు పేరు చెప్పి ఓట్లు ఎంచుకున్నారని ఎద్దేవా చేశారు..వెంటనే బోనస్ డబ్బులు జమ చేసి, రుణ మాఫీ పూర్తిస్థాయిలో



చెయ్యాలని డిమాండ్ చేశారు. రైతు ఖరీఫ్ సీజన్ కు ముందుగానే భరోసా డబ్బులను రైతుల ఖాతా లో జమ చేయాలని, ప్రతి రైతు కి సబ్సిడీ యంత్రాలు, డ్రిప్ ఇరిగేషన్, బోరు బావుల సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీశైలం, బొంతల రవి ముదిరాజ్, ఆత్మకూరి స్వామి యాదవ్, ఇంజమూరి సదానందం, చీర్ల అశోక్ రెడ్డి, కోటన్న పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలపై ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి



వెంకటాపురం నూగూరు మార్చి 24 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా ప్రజా దర్బార్ లో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు పలు భూ సమస్యలపై ములుగు జిల్లా కలెక్టర్ కి

### తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామ్ చందర్ రావు

వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం (జడ్) సర్వేనెం.69,4/1గల ప్రభుత్వ భూమిని రెవెన్యూ ఉద్యోగి కబ్జా చేసి యదేచ్ఛగా భూ అక్రమన చేసిన రెవెన్యూ ఉద్యోగి పై గతంలో పలుమార్లు పిర్యాదు చేసిన రెవెన్యూ ఉద్యోగిపై నిగ్గు తేల్చక పోవడంలో ఉన్నత అధికారుల ఆంతర్యం ఏమిటీ అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు సమగ్రమైన విచారణ జరిపి అక్రమ పట్టాలను రద్దు పరచి ఆ రెవెన్యూ ఉద్యోగి కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని స్వాధీనం పరుచుకోని అక్రమణ పట్టాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం వెంకటాపురం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు,పూనెం పవన్ కుమార్,పొడెం రాజేష్,కోరం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో ఎల్లంకి బిక్షపతి సేవలు ఎనలేనివి

### శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి

రేగొండ,మార్చి 24,మేజర్ న్యూస్ (సూర్య) : ఉపాధ్యాయ వృత్తిలో ఎల్లంకి బిక్షపతి సేవలు ఎనలేనివని వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాల శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీ పాల్ రెడ్డి అన్నారు. రేగొండ మండలం కనిపర్తి ఉన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎల్లంకి బిక్షపతి పదవీ విరమణ సన్మాన సభ మంగళవారం పరకాల పట్టణంలోని ఎమ్మెన్నార్ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు గోరంట్ల సంతోషము అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఈ వృత్తిలో ఉన్న గౌరవ,మర్యాదలు మరే వృత్తిలో లేదన్నారు. సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత బిక్షపతికి దక్కుతుందని కొనియాడారు. ఈ సందర్భంగా ఎల్లంకి బిక్షపతికి శ్రీపాల్ రెడ్డి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి జిల్లా విద్యాధికారీ ముద్దమల్ల రాజేందర్ మాట్లాడుతూ.. విద్యారంగంలో భిక్షపతి సేవలు ఎనలేనివన్నారు. మరో అతిథి పిఆర్టియు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రేగురీ సుబాకర్ రెడ్డి,కుసునపు కిరణ్ మాట్లాడుతూ.. సేవా భావమే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం బిక్షపతి ఎన్నో సేవలు చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి భాజాపా నియోజక వర్గ ఇంచార్జి కాళీ ప్రసాద్ రావు,అవోపా రాష్ట్ర నాయకులు డా.నాగబండి విద్యాసాగర్, బండి సారంగ పాణి, పరకాల ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు,వొంటేరూ చంద్రశేఖర్,న్యాయవాది ఏరుకొండ జయశంకర్ విద్యాసాగర్,హన్మకొండ జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పలీత




శ్రీహరి,భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య, రేగొండ,కొత్తపల్లిగోరి మండల విద్యాధికారులు ప్రభాకర్, రాజు, మల్హార్ మండల విద్యాధికారి లక్ష్మణ్ బాబు, మొగుళ్లపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి,మాజీ విద్యాధికారి పగడాల ఐలయ్య, రేగొండ పిఆర్టియు మండల అధ్యక్ష,కార్యదర్శులు దుస్స సదాకర్ కొమిరెడ్డి,మధుకర్ రెడ్డి, చిట్యాల పిఆర్టీయు అధ్యక్ష ,కార్యదర్శులు బండి శ్రీనివాస్,సూదం సాంబమూర్తి, పిఆర్టియు నాయకులు మంత్రి లింగమూర్తి, మోడెం రాజేందర్ బాబు, కామిడి సతీష్ రెడ్డి, కోరే భిక్షపతి, డి సాంబ రెడ్డి, పాకాల శ్రీనివాస్ రెడ్డి, గోవిందు సత్యనారాయణ, కలకొండ కృష్ణమూర్తి, కొమ్మిడి రామన్న, మాదం శెట్టి శివ కుమార్, గొల్ల రాజ్ కుమార్, కొండపర్తి హరిప్రసాద్,అవోపా నాయకులు తమ్మిశెట్టి వెంకన్న,సూర్యదేవర సదానందం, బోయిని విజయ్, పొగాకుల రాధాకృష్ణ, విజయ్ కుమార్,ఆలూరి రమేష్,గుండ రమేష్,ఎల్లంకి సతీష్,పాకాల రాజేశ్వర్ రెడ్డి,తీగల జగ్గయ్య రేపాక,కనిపర్తి గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల సరళి పరిశీలించిన కలెక్టర్





### ఇంగ్లీష్ పేపర్ కు 99.94 శాతం మంది విద్యార్థులు హాజరు

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

స్టేషన్ ఘనపూర్, మార్చి24,మేజర్ న్యూస్(సూర్య):పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో భాగంగా పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాల, అలాగే హోలీ క్రాస్ పాఠశాలలను కలెక్టర్ సందర్శించి పరీక్షల సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని పరిశీలించి వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ తో లోపలికి ఎవ్వరినీ అనుమతించవద్దని తెలిపారు.అదే విధంగా ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ప్రహారీ గోడ సరిగా లేని చోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం సోమవారం నిర్వహించిన థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్) పరీక్షకు జిల్లా వ్యాప్తంగా (6206) మంది విద్యార్థులకు గాను (6202) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వెల్లడించారు. అలాగే నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని, (99.94) శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లు మల్లా రెడ్డి, బి. రవీందర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 24 మేజర్ న్యూస్:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ఈవీఎం గోదాంను పరిశీలించారు. ఈవీఎంల భద్రతపై నిరంతర పటిష్ట పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆదేశించారుఈ సందర్భంగా ఈవీఎంలను పరిశీలించడం తోపాటు. భద్రతా చర్యలను సిసి కెమెరాలను పరిశీలించి. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్



తాడ్వాయి మర్చి 24మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కామారం గ్రామానికి చెందిన పాయం చిన్న నారాయణ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ కమిటీ చైర్మన్,ములుగు మాజీ ఎమ్మెల్యే వీరయ్య కామారం లోని పాయం చిన్న నారాయణ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో కుమార్తె సత్య దేవి, అల్లుడు మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు,మాజీ ఎంపిటిసి సూర్యనారాయణ, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పాయం కోటేశ్వరరావు, పాయం చిన్న నారాయణ,రవి,మాజీ ఎంపిటిసి కొమరం పాపారావు, స్టోర్స్ డీలర్ అసోసియేషన్ నాయకురాలు ఈశ్వరమ్మ,అనంతరాములు, సీనియర్ పాత్రికేయుడు చందు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పామ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### 500 గొర్రెలు అగ్నికి ఆహుతవ్వడం బాధాకరం

### అఖిల భారత యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడల రమేష్ యాదవ్



గీసుగొండ మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య): ఖిలా వరంగల్ లోని గొర్రెల షెడ్ లో జరిగిన అగ్నిప్రమాదంపై అధికారులు విచారణ జరిపి,చర్య తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అఖిల భారత యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడల రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం అగ్నికి ఆహుతి అయిన గొర్రెల షెడ్డు ను ఆయన పరిశీలించి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి భారీ నష్టం జరిగిందని 500 గొర్రెలు అగ్నికి ఆహుతి కావడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండాలని వారు కోరారు.కార్యక్రమంలో వరంగల్ అద్యక్షులు బొల్లబోయిన కిషోర్ యాదవ్,కార్పొరేటర్ బైరబోయిన దామోదర్,గిరబోయిన రాజన్న, సిద్దిరాజు యాదవ్, గొల్లబోయిన కిషోర్ యాదవ్, దేనబోయిన రవి యాదవ్, మారబోయిన సమ్మయ్య యాదవ్, దొంగల చెన్నమల్లు, కావటి రాజు యాదవ్,గాడుదల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్‌పై వచ్చిన ఆరోపణలు ఖండిస్తున్నాం

### పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్



తాడ్వాయి మర్చి 24మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిరాధార ఫిర్యాదులతో అధికారులను తప్పుదోవ పట్టించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వచ్చే అవకాశముందని పి ఏ సి ఎస్ సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్ అన్నారు. సోమవారం పాలకవర్గ సభ్యులు పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్యతోపాటు మరి కొందరు వ్యక్తులు కావాలనే సహకార సంఘంపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ, అధికారులకు తప్పుడు ఫిర్యాదులు అందజేస్తున్నారని పేర్కొన్నారు.ఈ ఆరోపణలపై గతంలోనే వివరణ ఇచ్చామని, విచారణకూ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తాజాగా కమిషన్ డబ్బులు వాడుకున్నామంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఇది పూర్తిగా వాస్తవ దూరమని అన్నారు.ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడానికి తీవ్రంగా ఖండించింది. సరైన సమాచారం లేకుండా ఇలా నిరాధార ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యంగా ఉందని తెలిపారు. ఒకరిద్దరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా పని కట్టుకొని సంఘం అప్రతిష్ట పాలు చేయాలని ఉద్దేశంతో అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,సీఈవో స్వాతి,సొసైటీ డైరెక్టర్ సిద్ది రెడ్డి,లింగాచారి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జీపీలో ఇష్టారాజ్యం..!

## నోటీసు ఇవ్వకుండానే షాపులకు వేలం
## మూడు షాపులకు రూ.2లక్షలపైనే బకాయిలు
## జీపీలో పాత పాలకవర్గం ఆధిపత్యం
## పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్
## జాతీయ రహదారిపై ఒక్కరోజే వాహనంపై మైక్ తో ప్రచారం



ములుగు రూరల్, మార్చ్ 24 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు మేజర్ గ్రామపంచాయతీలో గత పాలకవర్గం ఆధిపత్యం కొనసాగుతోంది.. అనధికార ఆర్డర్లతో పొరుగు జీపీ పరిధిలోని వారికి ఉపాధి కల్పిస్తున్నారు. గ్రామపంచాయతీకి ఆదాయం సమకూర్చే కమేళా, తైబజార్ లకు పబ్లిక్ సమాచారం లేకుండానే వేలం వేశారు. అదేవిధంగా ములుగులోని గాంధీ విగ్రహం ఆనుకొని ఉన్న ఐదు షాపులకు సైతం వేలం వేయడంలోనూ అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో మూడు షాపులకు సంబంధించి ఒక్కో షాపు వారు సుమారు రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వరకు బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ల కాలం పూర్తయిన నేపథ్యంలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ములుగులో మాత్రం ఆవిధానం కనిపించడంలేదు.

### - 20ఏళ్లుగా జీపీకి చెందిన షాపులకు లేని వేలం..

ములుగులో గాంధీ విగ్రహం వద్ద గల జీపీకి సంబంధించిన ఐదు షాపులకు సుమారు 20ఏళ్ల నుంచి వేలం వేయలేదు. ఈ ఏడాది ఈనెల 22న మొదటిసారి వేలం వేయగా అందుకు సంబంధించిన నోటీసు ప్రజలకు ఇవ్వలేదనే ఆరోపణలున్నాయి. వేలంలో అన్ని షాపులకు ఒకే విధానంలో వేలం వేయాల్సి ఉండగా మూడు షాపులకు వేలం వేసి రెండు షాపులకు వేలం వేయలేదు. గతంలో నిర్వహించే యజమానులకే షాపులను కట్టబెట్టారు. ఈ విధానంపై పంచాయతీ ఆఫీసర్లపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐదు షాపుల్లోని మూడు దుకాణాలకు ఒక్కో షాపు రూ.3లక్షల లోపు కిరాయిలు పెండింగ్ ఉన్నట్లు సమాచారం. అయితే ఈ షాపుల వేలానికి సంబంధించి పబ్లిక్ నోటీసు ఇవ్వాల్సిన పంచాయతీ అధికారులు కేవలం ఒక పేపరుకు చిన్నపాటి యాడ్ ఇచ్చి వదిలేశారు. పౌర సమాచార శాఖ ద్వారా ప్రజలకు వేలంకు సంబంధించిన సమాచారం ఇవ్వాల్సి ఉన్న జీపీ అధికారులు అందుకు విరుద్ధంగా నడుచుకున్నట్లు తెలుస్తోంది. ఈ వేలంపాటకు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ హాజరు కావాల్సి ఉన్న కేవలం డీపీవో, ఎంపీవో, ఈవోల ఆధ్వర్యంలోనే తూతూ మంత్రంగా వ్యవహరించారు. అదేవిధంగా ఐదు షాపుల వేలంకు సంబంధించి షాపుల యజమానులకు సైతం సమాచారం ఇవ్వకపోవడం దారుణం.

### - పంచాయతీ ఆఫీసర్లపై పాత పాలకవర్గం ఆధిపత్యం..

ములుగు గ్రామపంచాయతీలో పొరుగు జీపీకి చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చుకుంటున్నారని, పాత పాలకవర్గంలోని కొందరు జీపీ అధికారులపై ఆధిపత్యం చెలాయిస్తూ తమకు అనుకూలమైన వారికి జీపీలో ఉద్యోగ అవకాశాలు ఇప్పిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. సర్పంచ్ ల కాలం ముగిసినా ఇప్పటికీ కొందరు తమ పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పన్నుల వసూళ్లు, ఇంటి నిర్మాణాలకు అనుమతులు, సంత నిర్వహణ, జీపీ పరిధిలో చేపట్టే ప్రతీ పనికి గత పాలకవర్గ ప్రతినిధులు తమ ఆధిపత్యం ఉండేలా హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు జీపీ ఉద్యోగులను, శానిటేషన్ సిబ్బందిని తమ వ్యక్తిగత అవసరాలకు ఇప్పటికీ ఉపయోగించుకుంటున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### - ఎన్హైచ్ ప్లాట్ ఫాం ఆక్రమణలపై చర్యలేవి.?

ములుగులోని జాతీయ రహదారికి ఇరువైపుల బాటసారులు నడిచేందుకు జీపీ అధికారులు ఒక్కరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొందరు ఏర్పాటు చేసుకున్న బోర్డులు, సామాగ్రిని ట్రాక్టర్లో వేసుకొని వెళ్లారు. తిరిగి అవే బోర్డులు ములుగులో ప్రత్యక్షమవుతున్నాయి. మసీదు, బస్టాండ్, ఏరియా ఆస్పత్రి సమీపంలో ప్లాట్ ఫాంలు వ్యాపార అడ్డాలుగా మారుతున్నాయి. కొందరు మాత్రం బోర్డులను అడ్డంగా పెడుతూ బాటసారులు నడిచేందుకు వీలు లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇదేమని అడిగితే ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండంటూ తేల్చి చెబుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు జీపీ అధికారులకు విన్నవించినా ఒక్కరోజు మురిపంగా రైడ్ నిర్వహించి వదిలేశారనే విమర్శలున్నాయి. ములుగు జీపీపై వేలంపాటలు, ఇతర వ్యవహారాలపై వస్తున్నా ఆరోపణలపై ఉన్నతాధికారులు, స్పెషల్ ఆఫీసర్ స్పందించి చర్యలు తీసుకోవాలని, వేలంపాటను పబ్లిక్ నోటీసు ఇప్పించి మళ్లీ నిర్వహించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# గురువులకు సన్మానం



## హాజరైన క్లాస్మేట్స్ మిత్ర బృందం
## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హనుమకొండ, మార్చి 24, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ జిల్లా పరకాల సి ఎస్ ఐ పాఠశాలలో 1984-85లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం హనుమకొండ లో నిర్వహించుకుని విద్యను బోధించిన ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆనాటి హెచ్ ఎం కేజే థామస్ సార్ పుట్టిన రోజు కావడంతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.40 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిని పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన గురువులకు జీవితాంతం రుణపడి ఉంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో నరసింహ రామయ్య, పి ఈ టి జేమ్స్, డీ.కోర్నెల్, పాల్, ఆటండర్ తిప్ప పాల్ తదిరులు పాల్గొన్నారు≢.

# ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదానికి కారణమైన లారి పట్టివేత

## లారి డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ సురేష్




నర్సింహులపేట మార్చి 24 సూర్యా మేజర్ న్యూస్: మండలం పెద్దనాగారం శివారు ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పై రెండు రోజుల క్రితం తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను తెల్లవారుజామున ఓ గుర్తు తెలియని లారి ఢీ కొట్టింది.ఆటోలో ఉన్న పలువురికి గాయలవడంతో పాటు, ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది.బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారి వివిధ ప్రాంతంలోని సిసి కెమెరాలను పరిశీలిస్తూ లారీని ఖమ్మం ప్రాంతంలో పట్టుకోవడం జరిగింది.లారి డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాలోత్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బాలాజీ, కానిస్టేబుల్ రమేష్ పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పంటపొలాలకు

# సాగు నీరు అందించాలి




**సీపీఐ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే చల్లా రాజారెడ్డి**

**ఆర్డీవో డి ఎస్ వెంకన్నకు వినతి పత్రం అందజేత**

స్టేషన్ ఘనపూర్, మార్చి24,మేజర్ న్యూస్(సూర్య):ఎండిపోతున్న పంట పొలాలకు సాగు నీరు అందించాలని జఫర్గడ్ సీపీఐ మండల సమితి ఆధ్వ ర్యంలో ముగ్దుమ్ తండానుంచి ఆదివారం చేపట్టిన పాదయాత్ర సోమవా రం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా సీపీఎం నాయకులు స్థానిక ఆర్డీవో డి ఎస్ వెంకన్నకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే చల్లా రాజీ రెడ్డి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని పరిధిలోని 40 వేల ఎకరాల భూమిని సాగు చేయడానికి చెన్నూరు,పాలకుర్తి,నస్కల్, ఉప్పుగళ్ళు రిజర్వాయర్ల ద్వారా సాగు నీరు అందించడానికి 30 సంవత్సరాల క్రితమే ప్రతిపాదన చేపట్టారని తెలిపారు.కానీ నేటి వరకు సాగు నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయని కాలువలు లేవని కనీసం చెరువులు కుంటలు నింపలేదని బోర్లు ఎండిపోయాయని పేర్కొన్నారు.

దీని వలన చేతికొచ్చిన వరి పంట పొట్ట దశలో నీరందక ఎండిపోతున్నాయని అన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు ,సంబదిత అధికారులు వెంటనే స్పందించి పైన తెలిపిన రిజర్వాయర్లను పూర్తి చేసి కాలువలు తవ్వి సాగు నీరు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జఫర్గడ్,స్టేషన్ ఘనపూర్ సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్, సముద్రాల రాజు, నాయకులు ఎండి యునస్,ఎం.శంకర్,తోట రమేష్,ఎండి యాకుబ్ పాషా,రహమతుల్లా బీ.రాములు,కే. రాజ్ కుమార్,ఎ. విజయ్,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత




**వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష**

గణపురం మార్చి 24 మేజర్ న్యూస్ సూర్య: క్షయ వ్యాధి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారివి డాక్టర్ అల్లూరి అనుష అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం గణపురం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడు తూ అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించ గలమని సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్లట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపి స్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నార న్నారువ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నామని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందనే అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

బాధితులకు మందులు అందజేస్తూ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం నిర్వహిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాని అనూష తెలిపారు. ర్యాలీ అనంతరం పాఠశాల విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద, డాక్టర్ సాయి సుచరిత, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**దశదినకర్మలకు 15 వేల సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



మంగపేట, మార్చి 24, సూర్య(మేజర్ న్యూస్):కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలా జయరాం రెడ్డి అన్నారు. మండలంలోని బాలన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధన్నూరి పోతురాజు కుమారుడు సాయి కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా సోమవారం జరిగిన దశ దిన కర్మలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి మైలా జయరాం రెడ్డి హాజరై 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తోడుగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి దీగొండ కాంతారావు, గంగినేని శేషుగిరిరావు, బస్సారికాని నాగార్జున, మైప లాలయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి రాంబాబు, బస్సారి హరికృష్ణ, మోడెం సత్యం, చీమల శ్రీనివాస్, బోడ జయరాజు, బోడ బొర్రయ్య, శివ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొలను పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



రాయపర్తి,మార్చి 24(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొలనుపల్లి గ్రామానికి సరైన బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సోమవారం బస్సు సౌకర్యాన్ని కల్పించారు.సరైన బస్సు సౌకర్యం లేక ఇన్ని రోజులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా గోడు తెలుసుకున్న ఎమ్మెల్యే మా గ్రామాలకు ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.నూతనంగా గ్రామానికి వచ్చిన బస్సుకు కొలను పల్లి గ్రామంలోని గ్రామస్తులు మామిడి తోరణాలు కట్టి కొబ్బరికాయలు కొట్టి బస్సును స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లిం కుటుంబానికి 25 కిలోల బియ్యం తో పాటు నిత్యావసర సామాను అందజేసిన హెడ్ కానిస్టేబుల్ జయరాజ్




కాజీపేట మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య) రంజాన్ పండుగ సందర్భంగా ఒక బీద ముస్లిం కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సామాను మరియు 25 కిలోల బియ్యం బస్తాలు అందజేసిన మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న జి జయరాజు. ఇదే కాకుండా కులమత బేధాలు లేకుండా ఏ పండగ అయినా సరే ఒక నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా సామాను 25 కిలోల బియ్యాన్ని గత కొన్ని సంవత్సరాలుగా ఇస్తుంటారు, అంతేకాకుండా ఎటువంటి సమస్య అయినా సహాయం చేయడం, గాయపడ్డ వారికి రక్త దానాలు చేయడం ఇలాంటివి ఎన్నో చేసిన జి జయరాజ్ ని మడికొండ సీఐ కిషన్ అభినందించారు

## వెంటిలేటరు పై తెలంగాణ ఉద్యమకారుడు

### -ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వినతి



ఆత్మకూరు ,మార్చి 24 ,మేజర్ న్యూస్ సూర్య, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో చురుకుగా పనిచేసిన కార్యకర్త నేడు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో వెంటి లేటర్ పై చికిత్స పొందుతూ నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. వివరాలలోకి వెళితే ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన కాకాని శ్రీధర్ గత 25 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర సమితిలో కార్యకర్తగా చేరి ప్రత్యేక తెలంగాణ కోసం పూర్తిస్థాయిలో కార్యకర్తగా పనిచేసి ఉద్యమంలో పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం చేపట్టిన ప్రతి ఆందోళన లో ముందు ఉండే వారు. ఆ తర్వాత టిఆర్ఎస్ లో పూర్తిస్థాయి కార్యకర్తగా పనిచేయడంతో ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పనిచేశారు .అయితే ఆత్మకూరు నుంచి బైకుపై నీరుకుల్ల గ్రామానికి వస్తుండగా నిరుకుల్ల క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న బైకు ఢీకొనడంతో తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ ఆసుపత్రిలో చేర్పించారు . గాయాలు తీవ్రం కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. కాకాని శ్రీధర్ ను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరము శ్వాసకు ఇబ్బంది కావడంతో ఆస్పత్రి వర్గాలు హైదరాబాద్ కు తరలించాల ని సూచనలు చేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం కాకాని శ్రీధర్ ను హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో ప్రస్తుతము శ్వాసకు ఇబ్బంది కావడంతో వెంటలేటరుపై చికిత్స పొందుతున్నారని భార్య స్వప్న తెలిపారు. ఆసుపత్రి చికిత్సకు దాదాపు రూ. 10 లక్షలు అవసరమవుతాయని తమకు ఆదుకోవాలని ఆమె అన్నారు. బిఆర్ఎస్ లో పూర్తిస్థాయిగా శ్రీధర్ పనిచేశారని ఆమె తెలిపారు. ప్రస్తుతము ఇల్లు గడవడమే కష్టంగా మారిందని రూ 10 లక్షలు చికిత్సకు ఎలా తేవాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిస్సహాయ స్థితిలో ఉన్న తమ భర్త ఆసుపత్రిలో చికిత్సకు ఆర్థిక సాయం అందించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ,మాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు లను కోరారు. తమకు సాయం అందించే వారు 99663 28357 ఫొన్ నెంబర్ కు ఫోన్ పే ద్వారా ఇతర రకాల ద్వారా సాయం అందించాలని కోరారు. తమను ఆదుకోవాలని బిఆర్ఎస్ నాయకులను కోరారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ తో ఎంతో లాభం

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దేవర ఎల్లన్న

పెద్దవంగర : మార్చి 24బీ (సూర్య న్యూస్)భారత్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే జమిలి ఎన్నికల నిర్వహణతోనే సాధ్యం అవుతుందని బిజెపి జనగాం జిల్లా ఉపాధ్యక్షుడు దేవర ఎల్లన్న అన్నారు. సోమవారం పెద్దవంగర మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన సాయి గార్డెన్ లో జరిగిన సెమినార్ లో ఎల్లన్న మాట్లాడుతూ ప్రజాధనంతో పాటు ప్రభుత్వాల కార్యానిర్వహణ, సమయం వృధా కాకుండా ఉంటుందని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలు వేరువేరుగా పెట్టడం వలన దేశ అభివృద్ధి కుంటుబడిందని, వర్నేషన్ వన్ ఎలక్షన్ తో ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రజాస్వామ్యం పటిష్టంగా క్షేత్రస్థాయినుండి బలపడాలంటే జమిలి ఎన్నికలే శరణ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్, మాజీ ఎంపీటీసీ సాయిని జాన్సీ, ప్రోగ్రాం కో కన్వీనర్ కోట కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు,



జలగం ఆనంద్, జిల్లా నాయకులు బొచ్చు సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్, షోషల్ మీడియా కో కన్వీనర్ కట్టొజ్ భాస్కర్, బూత్ అధ్యక్షుడు చింతకింది ప్రసాద్, కొయ్యది ముకేశ్, చాట్ల వీరస్వామి, రాసాల రంజిత్, బొమ్మెర వినయ్, బానోత్ బాలు, జక్కుల సందీ పాల్గొన్నారు.

# భూక్య తండాలో క్షణ క్షణం.. భయం భయం

### - విద్యుత్ స్థంభంపై కాసారం నుంచి విడిపోయిన 11కేవీ లైన్
### - ఓ ఇంటి నుంచి వచ్చిన సర్వీస్ వైరే ఆధారం
### - అది కాస్తా తెగితే అంతే.. పది రోజులనా పట్టించుకోని సిబ్బంది

మరిపెడ,మార్చి 24,మేజర్ న్యూస్(సూర్య):అసలే తండా.. అంతా అరకొర వసతులే.. ఆపై నిర్లక్ష్యానికి పరాకాష్టగా పంచాయతీ సిబ్బంది పనితీరు.. వెరసి భూక్య తండాకు మౌలిక వసతుల గండం పట్టుకుంది.ఇది చాలదు అన్నట్లుగా విద్యుత్ అధికారుల అలసత్వంతో మరో గండం తండా వాసులకు ఏర్పడింది. మండలంలోని పలు గ్రామాల్లో పురాతన కాలంలో వేసిన విద్యుత్ స్థంభాలు వానకు తడిసి,ఎండకు ఎండుతూ ఉంటంతో అవి శిథిలావస్తకు చేరుతున్నాయి. అంతే కాకుండా స్థంభాలకు బిగించిన కాసారాలు ఎండకు,వానకు తడిసి పూర్తిగా పాడైపోయాయి.ఈ క్రమంలోనే మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని భూక్యతండాలో కొన్నేళ్ల క్రితం వేసిన స్థంభానికి ఉన్న కాసారం విరిగి దాని గుండా వెళ్తున్న 11కేవీ విద్యుత్ తీగ ఊడింది.అయితే స్థంభం నుంచి వైరెన పిన్ను,విద్యుత్ తీగ ఓ ఇంటికి కనెక్షన్ ఇచ్చిన సర్వీస్ వైర్



ఆధారంగా గాల్లో వేళాడుతోంది.పది రోజులుగా గాల్లో వేలాడుతూ గాలి వీచినపుడు స్థంభానికి ఆనుకోవటంతో మంటలు చెలరేగుతున్నాయని తండా వాసులు తెలుపుతున్నారు. అదే సమయంలో వర్షం వచ్చిన,తీగ తెగి ఇండ్ల మీద పడిన ప్రాణాలు పోతాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలిపి పదిరోజులైనా పట్టించుకోవటంలేదని, ప్రాణాలు పోతేగాని స్పందించరా అంటూ తండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని తండా వాసులు కోరుతున్నారు.

# జమిలి ఎన్నికలతోనే దేశాభివృద్ధి



### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఊడుగుల రమేష్

దేవరుప్పుల మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య):ఒక దేశం..ఒకే ఎన్నికల నినాదంలో భాగంగా బీజేపీ ప్రతిపాదించే జమిలి ఎన్నికల విధానంతో దేశాభివృద్ధి సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఊడుగుల రమేష్ అన్నారు. సోమవారం బిజెపి దేవరుప్పుల మండల అధ్యక్షులు పెద్దగౌని రాజు అధ్యక్షతన మండల కేంద్రంలో ఒక దేశం ఒక ఎన్నిక వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉడుగుల రమేష్ మాట్లాడుతూ దేశంలో జమిలి ఎన్నికల వ్యవస్థను విచ్చిన్నం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని భారతదేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని బీజేపీ ప్రభుత్వం పారదర్శక పాలన, ధనం, సమయం వృధాను అరికట్టేందుకు జమిలి ఎన్నికలను ప్రతిపాదిస్తోందని ఇందుకు ప్రజలందరూ మద్దతూ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ జిల్లా నాయకులు కాసాని సత్యనారాయణ భాగాల నవీన్ రెడ్డి ఒక దేశము ఒకే ఎన్నిక మండల కో కన్వీనర్ నరసింహాచారి మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్ మండల ఉపాధ్యక్షులు మడికొండ మహేష్ గోలి ఉప్పల్ రెడ్డి భాస్కర్ చిలుకాని శ్రీను మైదం నాగేంద్ర బిక్షపతి సదానందం యాదగిరి శంకర్ నాయక్ మాదారపు కృష్ణ బాబా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంబు లింగేశ్వర స్వామి ఆలయ కల్యాణ మండపం నిర్మాణం



మరిపెడ,మార్చి 24,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం లోని తానంచెర్ల గ్రామం లో శంబు లింగేశ్వర స్వామి ఆలయం లో కళ్యాణ మండపంను నిర్మిస్తున్నట్లు మాజీ జడ్పీటీసీ బాల్నే మాణిక్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన సెన్సేషనల్ గ్రూప్ అఫ్ కంపెనీ ఎండి తాల్లూరి సతీష్ కుమార్ విజయ దంపతులు సొంత ఖర్చులతో తానంచెర్ల గ్రామంలో శంబు లింగేశ్వర స్వామి ఆలయం లో కళ్యాణ మండపాన్ని రూ. 3 లక్షల రూపాయల వ్యయం తో నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తి కావొస్తున్నాయని కళ్యాణ మండపం త్వరలోనే ప్రారంభీంచనున్నట్లు ఆయన తెలిపారు. నిర్మాణానికి సహకరించిన ఆ దంపతులకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## సియస్ఆర్ నిధులతో కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### యువతకు డ్రైవింగ్ శిక్షణ ఇప్పించాలి

### ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం

### అందజేసిన భూ నిర్వాసితులు

మల్హార్, మార్చి 24 మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్రమైన తాడిచెర్ల లోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 నిర్వాసిత గ్రామంలో వ్యవసాయ భూములు కోల్పోయి ఉపాధి లేక ఆర్థికంగా నష్టపోతున్న కుటుంబాలను ఆదుకునేందుకు నిర్వాసిత గ్రామమైన తాడిచెర్ల లోని మహిళలకు సియస్ఆర్ నిధుల ద్వారా ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలు, అలాగే యువతకు డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించాలని భూ నిర్వాసితులు తాండ్ర మల్లేష్, తాండ్ర స్వరూపరాణి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు వినతి పత్రం అందజేశారు. సియస్ఆర్ నిధులతో శిక్షణ కేంద్రాలతో పాటు గ్రామంలోని వీధి కూడళ్లలో విద్యుత్ దీపాలు, కాపురం చెరువుకు సంబంధించిన మట్టితో నిర్మించిన ఆయా కట్టు కాలువను సిమెంట్ కాంక్రీట్ తో నిర్మించాలని గ్రామంలో మంచినీటి సౌకర్యం, మౌలిక సదుపాయాల కల్పనకు సియస్ఆర్ నిధులను ఉపయోగించి అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని అలాగే డేంజర్ జోన్ పరిధిలోని గృహాలను సేకరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సియస్ఆర్ నిధుల కేటాయింపు చేయాలని టిజి జెన్కో కు, ఏఎమ్మార్ కంపెనీ అధికారులకు ఆదేశాలు పంపమని ఆదేశాలు జారీ చేసినట్లు నిర్వాసితులు తెలిపారు. డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్లను సేకరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు తెలిపారు.

## నూతన వంట సామాగ్రిని ఉపయోగించినాణ్యమైన ఆహారం వండాలి

### మండల విద్యాశాఖ అధికారి రాందాస్

### మధ్యాహ్నం భోజనం కార్మికులకు వంట సామాగ్రి పంపిణీ చేసిన ఎంఈఓ

నెల్లికుదురు మార్చి 24మేజర్ న్యూస్(సూర్య) నూతనవంటసామాగ్రిని ఉపయోగించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్నివండాలనిమండల విద్యాశాఖ అధికారిరాందాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రభుత్వం అందించినవండడానికి కావాల్సినవంట పాత్రలనుమండల విద్యాశాఖ అధికారి రాందాస్ మండలంలోని 35 పాఠశాలలకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకుమధ్యాహ్నం భోజనసౌకర్యంకోసం వంట పాత్రలను అందిస్తున్నామని అన్నారు. వంట కార్మికులు వీటిని



ఉపయోగించివిద్యార్థులకు మెనూ ప్రకారం మానవమైన వంటలుఅందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు.

ఆత్మకూరు , మార్చి 24 : మేజర్ న్యూస్( సూర్య ): ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆత్మకు ఎస్సై పి తిరుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్టీసీ బస్ డ్రైవర్ ధరంసోత్ సాంబయ్య, కండక్టర్ మార్క రఘుపతి అనువారు పరకాల డిపో బస్సు నిజామాబాద్ కు వెళ్ళి తిరిగి పరకాలకు వచ్చే క్రమంలో ఆదివారం రాత్రి 9:40 గంటలకు దామేర మండలంలోని ఊరుగొండ గ్రామం వద్ద జాతీయ రహదారి పై కల్వర్టు నిర్మాణం పనులు జరుగుతున్నందున బస్సు నెమ్మదిగా వెళ్తుండగా, ఎదురుగా అజాగ్రత్త గా వస్తున్న కారు బస్సును ఢీ కొట్టడం జరిగింది. వెంటనే బస్సు డ్రైవర్, కండక్టర్ బస్సులో నుండి దిగి వచ్చి బస్సును చూస్తుండగా కారును నడుపుతున్న డ్రైవర్ ఆకారపు ప్రశాంత్ కుమార్ కారులో ఉన్న మిగతా వ్యక్తులు కలిసి డ్రైవర్ ,కండక్టర్ ల పై దాడి చేశారు. బస్సు డ్రైవర్, కండక్టర్ ల పై దాడి చేసి, బస్సులో ఉన్న ప్రయాణీకులను భయభ్రాంతులకు గురి చేసిన కారు డ్రైవర్ ఆకరాపు ప్రశాంత్ కుమార్, అతనికి సహకరించిన మిగతా వ్యక్తులపై చట్టరీత్యా ల్ తగు చర్యలు తీసుకోవాలని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ బొడ్డు బాబురావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## మహంకాళి దేవాలయాన్ని కాపాడాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం.

హసన్పర్తి, మార్చి24 మేజర్ న్యూస్ (సూర్య).హసన్పర్తి పట్టణ కేంద్రంలో గల మహంకాళి ఆలయం ప్రభుత్వ స్థలం కబ్జా జరిపి భవన నిర్మాణం జరుగుటను నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం కసంపర్తి గ్రామస్తులు కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు గత 60 సంవత్సరాలుగా మహంకాళి ఆలయ పరిసరాలను వల్లాల నరసయ్య తదనంతరం వారి కుమారులు వల్లాల రాజేందర్, వల్లాల రమేష్, వల్లాల కోటేశ్వర్, వల్లాల జగన్ కట్టెల మండిని నడుపుతూ ఉండేవారు. వారికి వంశపారంపరంగా వచ్చిన స్థలం దేవాలయ స్థలానికి ఆనుకొని ఉండడాన్ని గమనించి కొద్ది కొద్దిగా అప్పటి గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులను, అధికారులను లోబరుచుకొని కబ్జా చేస్తూ తాత్కాలిక నిర్మాణాలు చేస్తూ.. ఇంటి నెంబర్లు తీసుకుంటూ.. ప్రస్తుతం మహంకాళి ఆలయంనకు దారిని కూడా కబ్జా చేస్తూ భవన నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి ప్రయత్నాన్ని పట్టణ ప్రజలమైన మేము మేయర్, కమిషనర్ దృష్టికి ఇతర అధికారుల దృష్టికి ప్రజావాణి లో తీసుకు వళ్లడం జరిగింది. తక్షణమే చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కు ఇతర సిబ్బందికి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని వినతిపత్రంలో తెలిపారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బిల్డింగ్ ఇన్స్పెక్టర్ క్షేత్ర పరిశీలనకు వచ్చి ప్రజలమైన మేము ఫిర్యాదు చేశారు. కాబట్టి మీ దగ్గర ఏమైనా యాజమాన్య హక్కులు గల కాగితాలు ఉంటే చూపెట్టండి అని అడిగాడు ప్రభుత్వ స్థలానికి (దేవాలయానికి) గ్రామ కంఠం లో ఉన్న దానికి మా దగ్గర యజమాన్య హక్కులు గల కాగితాలు ఉంటాయా అని మేము ప్రశ్నించాము. దానితో నేను ఏమీ చేయలేనని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయాడు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆధ్వర్యంలో ఈనెల 21న ప్రజలమందరం ఆలయం యొక్క ఆనవాళ్లు పునాది తేలతీసి అధికారులకు ఆధారం చూపెట్టడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఇట్టి ప్రయత్నాన్ని కూడా పై కబ్జాదారులు అడ్డుకోవడమే కాకుండా మాపై కేసులు పెడతామని బెదిరిస్తున్నాడు. దీనితో అక్కడికి వచ్చిన ప్రజలు అధికారుల చొరవ లేకుండా పోలీస్ రక్షణ లేకుండా మనం ఈ గుడి స్థలాన్ని కాపాడుకోలేమని వెనుతిరిగారు. ఇప్పటికైనా కలెక్టర్ గారు వెంటనే స్పందించి మహంకాళి ఆలయ భూములను కాపాడాలని వినతిపత్రంలో కోరారు.

## నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కట్కూరి



పరకాల రూరల్ మార్చి 24 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎంచుకొని రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తూ ప్రభుత్వం ప్రజల ఆధార అభిమానాలు పొందుతున్నదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరు చేసిన సిసి రోడ్డు పనులను సోమవారం పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 12 లక్షల రూపాయల నూతన సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై నూతన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నలబాల. కృష్ణయ్య మాజీ ఎంపిటిసి కొత్తపల్లి. రవి మార్కెట్ డైరెక్టర్ పెండల. కుమారస్వామి నేతాని. ఆ దిరెడ్డి గూడూరు బాబు మచ్చ మహేందర్ రావుల విజేందర్రెడ్డి మొండి రవి మచ్చ రాజయ మచ్చ విజేందర్ పోతరాజు మధు సారయ్య రాము తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచి నూనావత్ రమేష్ నాయక్





గూడూరు మార్చి 24 మేజర్ న్యూస్( సూర్య ):గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 5 లక్షల రూపాయల నిధులను మహబూబాద్ పార్లమెంటు సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ సహకారం తో మంజూరు అయిన సీసీ రోడ్డు పనులు మండల కేంద్రంలోని మసీదు నుండి కమల ఇంటి వరకు మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ ఎన్ రమేష్ కొబ్బరికాయ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు,ఎండి సలీం ఎండి ఇబ్రహీం కాసిం ఎస్.కె అమీర్ ఎస్కే సలీం ఎండి రహీం మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ మండల మల్లేష్ మంజ శ్రీకాంత్ పిరియ వాంకుడోత్ చందు హరి తదితరులు పాల్గొన్నారు.

## అధిక మొత్తంలో తరలిస్తున్ననల్లబెల్లం పట్టివేత

### అక్రమ వ్యాపారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.....

### ఎస్ ఐ రమేష్ బాబు



నెల్లికుదురుమార్చి24 మేజర్ న్యూస్(సూర్య) అక్రమంగా నల్ల బెల్లంతరలిస్తేకఠిన చర్యలు తప్పవనిఎస్సై రమేష్ బాబు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోవిలేకరులతో ఎస్సై రమేష్ బాబుమాట్లాడుతూవారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు మహబూబాబాద్ నుండిబొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్ననల్ల బెల్లం పట్టికను క్రాస్ రోడ్డు వద్ద వాహనాన్ని తనిఖీ చేయగాబొలెరో వాహనంలో 40బస్తాలనల్ల బెల్లం,నాలుగు బస్తాల పట్టిక ఉన్నట్లు తెలిపారు. వాహన డ్రైవర్ బానోతు శంకర్ తెలిపిన వివరాల ప్రకారంబీదర్ లో తక్కువ ధరకు కొనిఎక్కువ ధరకు కురవి మండలం బృదనాయక్ తండాకు చెందిన మూడ్ జగన్ కు తీసుకువెళ్తున్నాడనితెలిపాడని అన్నారు.వాటి విలువ సుమారు రెండు లక్షల ఇరవై వేలు ఉంటుందనివాటిని అదుపులోకి తీసుకొని నిందితుడిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.ఎస్సై వెంట పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎనిమియా-సికిల్ సెల్ పై శిక్షణ అవగహన





### - ప్రజలు సకాలంలో పరీక్షలు చేపించుకోవాలి
### - దంతాలపల్లి వైద్యాధికారులు
### డాక్టర్ చైతన్య,డాక్టర్ కవిత

దంతాలపల్లి మార్చి24(సూర్య న్యూస్)మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సికిల్ సెల్ ఎనీమియా మీద శిక్షణ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ చైతన్య,డాక్టర్ కవిత లు ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ రక్త హీనత వల్ల సంభావించే వ్యాదులు, మరియు తీసుకోవలసిన జగ్రత్తలపై అవగాహనా కల్పించారు,రక్త కణాల్లో జెన్యూలోపాలు వస్తాయా వాటివలన రక్త హీనత, కామెర్లు వచ్చే అవకాశం ఉంటుందిని అన్నారు, కీళ్లామధ్య తీవ్ర మైన నొప్పులు,కాళ్ళ వాపులు, మరియు ఇన్ఫెక్షన్ తరుచుగా సంభావిస్తాయిని తెలియజేశారు,వీలైనంత త్వరగా రక్త పరీక్షలు చేపించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మందులు తీసుకొనెల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమం లో పి ఓ ఎన్ సీడి నాగేశ్వర్ రావు, ఆరోగ్య కేంద్రాన్ని విజిట్ చేసి రీ స్క్రీనింగ్ పైచర్చించారు, ఈ కార్యక్రమం లో సూపర్వైజర్లు మంగమ్మ , హెల్త్ అసిస్టెంట్లు సత్యనారాయణ,శ్రీను రవీందర్,ఏ ఎన్ ఎం సుభద్ర,లు వైద్య సిబ్బంది వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజమే లక్ష్యం



భీమదేవరపల్లి, మార్చి 24(మేజర్ న్యూస్ సూర్య):క్షయ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారులు డా. రుబీన, డా. రెహమాన్, డా. రాజశేఖర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో సోమవారం వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ రంగారావు బాలికల విద్యాలయం విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ రుబీనా మాట్లాడుతూ రెండు వారాలకు మించి సాయంకాలంలో వచ్చే దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం లక్షణాలు ఉన్నచో వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. క్షయ వ్యాధి నివారణ చర్యల గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, వైద్య సిబ్బంది వాణి, మోహన్, ఏఎన్ఎం స్వరూప, విద్యార్థినులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



శాయంపేట, మార్చి 24, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన గిరబోయిన రమణయ్య ఇటీవల మృతి చెందగా 1989-90 బ్యాచ్ కు చెందిన ఎస్ ఎస్ సి మిత్రులు జమ చేసిన రూ 50,000 సోమవారం శాయంపేట ఎస్బిఐ బ్యాంకులో మృతుడు రమణయ్య కూతురు గిరబోయిన సుస్మిత పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, బలబద్ర హైమావతి సంతోష్, దాసి రాజేందర్, కుసుమ ప్రసాద్, బాసని నాగభూషణం, బట్టు సుధాకర్, ఎస్ మల్లయ్య, పలబోయిన రామరాజు, బడుగు సత్యనారాయణ, పైడిమల రమేష్, శ్రీ కిషన్, నడిగొట్టు వీరస్వామి, బాబు, దుబాసి రవి, నాలికె ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోనేప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి
### సిసి రోడ్డు పనులు ప్రారంభించినశ్రీనివాస్ రెడ్డి

నెల్లికుదురు మార్చి 24 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పార్టీలోనే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందనికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారంమండలంలోని సీతారాంపురంగ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధులతో సుమారు 5 లక్షల వ్యయంతోమంజూరైన సిసి రోడ్డు పనులనుమహబూబాబాద్ శాసనసభ్యులుభూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు కొబ్బరికాయ కొట్టి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుశ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సోమయ్య ఇంటి వద్ద నుండిరాగిపెల్లి మల్లయ్య ఇంటి వరకుసిసి రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు.కాంగ్రెస్ పార్టీలోగతంనుండే అభివృద్ధిపనులు ప్రారంభమయ్యాయని, ఆఅభివృద్ధిపనులకేమార్పులుచేర్పులుచేసిబిఆర్ఎస్ ప్రభుత్వందొరికిన వరకు దోచుకొని పదేళ్లప్రజలను దోచుకున్నారని,తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకిరాగానేవారితప్పులనుకప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పైతప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పులమల్లయ్య, లింగాపెల్లిసోమన్న,వెంకన్న,ఆవుల అంజయ్య, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ తదితరులు ఉన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నూనావత్ రమేష్



గూడూరు మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని చంద్రుగూడెం కు చెందిన నిరుపేద కుటుంబ వాసి కొత్తూరు నరసమ్మ అనారోగ్యంతో మరణించగా సోమవారం రోజున మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ అక్కడికి వెళ్ళి నరసమ్మ పార్థ దేహానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారానికి ఆర్థిక సాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఎండి అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ రామక్క కుటుంబానికి రంజిత్ రెడ్డిఆర్థిక సహాయం బాబురావు చేతులమీదుగాసహాయం అందజేత....



నెల్లికుదురుమార్చి24 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందినడీలర్ రామక్క ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్నకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకాసం రంజిత్ రెడ్డి మానవతా దృక్పథంతోస్వయానాపంపించిన 15 వేల రూపాయలఆర్థిక సహాయాన్నిరామక్క కుమారుడు రామకృష్ణ కి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులువడ్డే పోయిన బాబురావు చేతుల మీదుగా అందజేసి,కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం గ్రామస్తులకు సేవలందించినందుకువారి కుటుంబానికి చేయూతగాగండ్ల సుధాకర్,కనకం సతీష్ రామక్క కుటుంబానికి50 కేజీల బియ్యాన్నిఅందజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న



దంతాలపల్లి,మార్చి 24 (సూర్య న్యూస్): తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దంతాలపల్లి మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి కారుపోతుల రాములు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమకారుల న్యాయమైన హక్కులు పరిష్కరించాలని చేపట్టిన చైతన్య బస్సు యాత్ర తొర్రూర్ కు చేరుకుందని, మండలం నుండి అధిక సంఖ్యలో ఉద్యమకారులం చైతన్య యాత్రకు తరలి వెళుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,250 గజాల ఇంటి స్థలంతో పాటు పెన్షన్,గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.హామీలు అమలు చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఉద్యమకారులు ధర్మారపు వెంకన్న,కారుపోతుల రాములు,పంతం విజయందర్ ,మార్త శ్రీనివాస్,సాదు సంపత్ రెడ్డి,మహేందర్, ధర్మారపు హరిష్,కృష్ణ,ఉపేందర్,వెంకన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# "అంబేద్కర్" విగ్రహాన్ని కదిలిస్తే ఊరుకునేది లేదు





## అంబేద్కర్ సెంటర్ జంక్షన్ గా అభివృద్ధి చేయాలి

భీమదేవరపల్లి, మార్చి 24(మేజర్ న్యూస్ సూర్య ):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని అంబేద్కర్ విగ్రహాన్ని కదిలిస్తే ఊరుకునేది లేదని తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు హెచ్చరించారు. మండలంలోని ముల్కనూరులో గత కొన్ని రోజులుగా 765 జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రోడ్డు మధ్యలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని సెట్ బ్యాక్ చేసేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ముల్కనూర్ ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, డిఈఈ మనోహర్, ఎంపీడీవో వీరేశం సోమవారం పరిశీలించారు. ఈ క్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు అక్కడకు చేరుకొని అధికారులను నిలదీశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కదిలించేందుకు ప్రయత్నం చేస్తే సహించేది లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విగ్రహాన్ని తొలగిస్తే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ముట్టకుండా రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విగ్రహాన్ని కదిలించకుండా జంక్షన్ గా అభివృద్ధి చేయాలని కోరారు.ఇటు ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం భూపతి రెడ్డి, హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ సైతం బస్టాండ్ స్థలంలో విగ్రహాన్ని పెట్టేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అనంతరం తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. అంబేద్కర్ వాదులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమ నిర్ణయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డవారికే పదవులివ్వాలి



## టీపీసీసీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్

వరంగల్ టౌన్, మార్చి 24 మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు,పార్టీ పదవులు ఇవ్వాలని టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్ కోరారు.ఈ సందర్భంగా అడుప మహేష్ మాట్లాడుతూ.గత 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు కష్టపడ్డారని,తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒడిదుడుకులను,అక్రమంగా ఎన్నో కేసులను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మానసికంగా,ఆర్థికంగా కార్యకర్తలు నష్టపోయారని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా నిజమైన కాంగ్రెస్ వాదులను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలని అడుప మహేష్ కోరారు.

# మున్సిపాలిటీలలో పన్నులు సవరించాలి

## - అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్



మరిపెడ,మార్చి 24,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ డోర్నకల్ మున్సిపాలిటీలలో ఆస్తి పన్ను కమర్షియల్ టాక్సను సవరించాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ అసెంబ్లీలో సోమవారం విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం స్థానిక నాయకుల రాజకీయ లబ్ధి చేకూర్చాలని దేశంతోనే డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీలుగా మార్చడం జరిగిందని అసెంబ్లీలో ఆయన ప్రస్తావించారు.కేవలం 12 వేల ఓటర్లు చుట్టుప్రక్కల గిరిజన తండాలను మున్సిపాలిటీలలో కలిపేశారని,సిబ్బంది వసతులు కల్పించలేదన్నారు.గతంలో ఏర్పడిన మున్సిపాలిటీలకు రెంటల్ బేస్ మీద పన్నులు నియమించారు.థర్డ్ గ్రేడ్ మున్సిపాలిటీలో ప్రాపర్టీ వ్యాల్యూ బేసులపై పన్నులు అత్యధికంగా వసూలు చేయడం వల్ల ప్రజల మీద భారం పడుతుందని ఆయన అన్నారు. వాటిని సవరించి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. 460 స్థలాలలో ఇల్లు నిర్మించుకున్న పేదలకు నిబంధనకు లోబడి ఇంటి నెంబర్లు కేటాయించాలని వారు అసెంబ్లీలో కోరారు

# ఉత్తమ ఆశా కార్యకర్తలకు అవార్డులు




భీమదేవరపల్లి, మార్చి 24(మేజర్ న్యూస్ సూర్య):ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం హనుమకొండలోని కాకతీయ మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో భీమదేవరపల్లి మండలానికి చెందిన ఇద్దరు ఆశా కార్యకర్తలు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఉత్తమ ఆశా కార్యకర్తల అవార్డును అందుకున్నారు. వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి, ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధిగ్రస్తులకు అందించిన విశిష్ట సేవలను గుర్తించి ఆశా కార్యకర్తలు వేల్పుల విజయ, బోయిని స్వరూప లకు కలెక్టర్ ప్రావీణ్య, డిఎంహెచ్ఓ డా.అప్పయ్య, జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారిని డా.హిమబిందు ప్రశంస పత్రాలను అందజేశారు. ఉత్తమ ఆశా కార్యకర్తల అవార్డులను అందుకున్న విజయ, స్వరూపను వైద్యాధికారులు రూబీన, రెహమాన్, రాజశేఖర్, ప్రదీప్ రెడ్డి అభినందించారు.

# మద్యం సేవించడానికి భార్య రూ.200 ఇవ్వలేదని పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



దేవరుప్పుల మార్చి 24 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామ సమీపంలో ఉన్న బత్తుల రామకృష్ణ ఇటుక బట్టీల వద్ద కూలి పని చేయడానికి వచ్చిన పెనుగంచిప్రోలు ఎన్టీఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బత్తుల గోపి (27) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మరణించాడు. స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ కథనం ప్రకారం సీతారాంపురం గ్రామ ఇటుక బట్టీల వద్ద కూలి పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గోపి కుటుంబ సభ్యులు. ఆదివారం సాయంత్రం గోపి మద్యం సేవించడానికి తన భార్యను రూ.200 ఇవ్వమని అడిగితే అతని భార్య లేవు అని చెప్పగా ఇట్టి విషయంలో భార్య భర్తలు ఇద్దరూ గొడవపడి క్షణికావేశంలో గోపి జీవితంపై విరక్తి చెంది రేకులపై ఉన్నటువంటి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే చికిత్స నిమిత్తం అతన్ని జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం 6:30 గంటలకు మరణించారని అతని తల్లి భక్తుల వెంకటమ్మ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.